


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...


తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 122 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 24 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-

## ఎంఎస్ఎంఈలకు
# విరివిగా రుణాలు



- బడుగుల అభ్యున్నతికి బ్యాంకర్లు చేయూత ఇవ్వాలి
- రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్
- 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం
- 233, 234వ ఎస్ఎల్బీసీ సమావేశంలో రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎస్ఎంఈలను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని సీఎం బ్యాంకర్లకు సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎస్ఎంఈలు ఎదిగేలా...మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే ఏపీకి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. అలాగే ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్టు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ. 1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్టు ముఖ్యమంత్రికి మిగతా .. 2లో..

### గోదావరి పుష్కర పనులపై
## తొలిసారి సీఎం అత్యున్నతస్థాయి సమీక్ష

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జూన్ 26, 2027 నుంచి జూలై 7, 2027 వరకు 12 రోజుల పాటు జరుగనున్న గోదావరి పుష్కరాలపై సమీక్షలో చర్చ తొలిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యున్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గోదావరి ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ ఆరు జిల్లాలో పుష్కరాల నిర్వహణకు మిగతా .. 2లో..

## గుజరాత్ సీన్.. కేరళలో రిపీట్

### దేశ ప్రధాని నరేంద్ర మోదీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామన్నారు. 'రాబోయే ఎన్నికలు రాష్ట్ర పరిస్థితులను మార్చేస్తాయి. ఇప్పటివరకు మీరు రెండువైపులా (ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్‌లను ఉద్దేశిస్తూ) మాత్రమే చూశారు. అవి రాష్ట్రాన్ని నాశనం చేశాయి. మూడోవైపు ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తుంది. అదే భాజపా. ఎల్‌డీఎఫ్, మిగతా .. 2లో..

## మంత్రి నారా లోకేశ్ బర్త్‌డే..

### శుభాకాంక్షల వెల్లువ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు. మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, మిగతా .. 2లో..

### 26న రాష్ట్ర శాసన మండలి, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుల్లో
## రిపబ్లిక్ డే వేడుకలు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈనెల 26వ తేది సోమవారం ఉ.8 గం.లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంలో జరిగే వేడుకల్లో శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఉ.8.15 గం.లకు రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

**సచివాలయం మొదటి భవనం**

ఎపి సచివాలయం మొదటి భవనం వద్ద సోమవారం ఉ.7.30 గం.లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను మిగతా .. 2లో..

### అప్పుడే అందరూ
## మాతృభాషను గౌరవిస్తారు

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం రామోజీరావు చేసిన కృషిని కొనియాడారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. తెలుగులో మాట్లాడితేనే మిగతా .. 2లో..

### విషం తాగి.. ఒకే కుటుంబానికి చెందిన
## ముగ్గురి ఆత్మహత్య

**జియ్యమ్మవలస, విశ్వం వాయిస్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జియ్యమ్మవలస మండలం వనజ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. విషం తాగి బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం. మృతులను మీనాక మధు (35), ఆయన భార్య సత్యవతి (30), కుమారుడు మోస్య (4)గా గుర్తించారు. కొనఊపిరితో ఉన్న ఏడేళ్ల బాలిక ఆయుషను ముందుగా జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం, తరచూ ఫిట్స్ వస్తూ ఉండటంతో మరింత మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. దంపతుల మధ్య గొడవే ఆత్మహత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### తనవల్లే 800 ఉరిశిక్షలు
## ఆగాయన్న ట్రంప్..

### స్పందించిన ఇరాన్



**విశ్వం వాయిస్ న్యూస్ :** తన వల్లే ఇరాన్‌లో 800లకు పైగా నిరసకారుల మరణ శిక్షలు ఆగాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖ ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది స్పందించారు. అవన్నీ మిగతా .. 2లో..

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి లోకేశ్

**విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి - లోకేశ్ పేరు మీద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**రాష్ట్రాభివృద్ధిలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకం ఆయన పేరు వింటేనే గత పాలకుల వెన్నులో వణుకు**

**రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తాం : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హెచ్చరిక**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రాభివృద్ధిలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాత్ర అలుపెరగని కృషి చేస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా పెట్టుబడుల సేకరణలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. మంత్రి నారా లోకేష్ పేరు వింటే గత పాలకుల వెన్నులో వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, భయభ్రాంతులకు గురి చేసేవారిని ఉక్కు పాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. మంత్రి నారా లోకేశ్ జన్మదిన సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను మంత్రి సవిత శుక్రవారం దర్శించుకుని ఆయన మిగతా .. 2లో..

### స్వయంకృషితోనే ఎదగాలి..
## గౌరవం పొందాలి

### మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్



**విశాఖ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతిఒక్కరూ స్వయం కృషితో ఎదిగి అందరి మన్ననలు అందుకోవాలని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా కాపులుప్పాడలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్‌లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు గీసిన అద్భుతమైన చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను మిగతా .. 2లో..


## బంగ్లాలో అత్యంత దారుణ పరిస్థితులు

### యూనస్‌పై మండిపడ్డ షేక్ హసీనా



**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్‌పై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన దేశాన్ని అరాచకంలోకి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ దేశంలో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయని అన్నారు. దక్షిణాసియా ఫారెన్ కరస్పాండెంట్స్ క్లబ్ దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఒకప్పుడు శాంతియుత దేశంగా ఉన్న బంగ్లాదేశ్.. ఇప్పుడు తీవ్ర హింస, భయం, విధ్వంసాన్ని ఎదుర్కొంటోందన్నారు. "బంగ్లాదేశ్‌లో గతేడాది ఆగస్టులో జరిగిన కుట్ర తర్వాత దేశం మిగతా .. 2లో..


### ఖైదీల మధ్య చిగురించిన ప్రేమ..
## పెళ్లికి ఎమర్జెన్సీ పెరోల్



**విశ్వం వాయిస్ న్యూస్ :** హత్యానేరం కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్న ఇద్దరు ఖైదీల మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకోవాలని మిగతా .. 2లో..

## దావోస్ వ్యాఖ్యల ఎఫెక్ట్..

### కెనడాకు పంపిన ఆహ్వానాన్ని వెనక్కి తీసుకున్న ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** కెనడా ప్రధాని మార్క్ కార్నీ దావోస్ వేదికగా ట్రంప్ 'గ్రీన్‌లాండ్' సుంకాలను తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మిగతా .. 2లో..

### ఈవో దూషించారంటూ
## కొండగట్టు ఆలయ అర్చకులు ఆందోళన



**కొండగట్టు, విశ్వం వాయిస్ న్యూస్ :** జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయ అర్చకులు ఆందోళనకు దిగారు. తమపై ఈవో శ్రీకాంత్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### ఎంఎస్ఎంఈలకు

# విరివిగా రుణాలు




తెలిపారు. ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసిన బ్యాంకర్లు సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలి. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఏపీలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల మేర రుణాల రీ షెడ్యూల్ చేశాం. రుణాల రీ-షెడ్యూల్ వల్ల రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం కోరుతున్నాం. ఎంఎస్ఎంఈలకు, అలాగే వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూత ఇచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు... పారిశ్రామిక రంగం, సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. వారి కోసం ప్రభుత్వాలుగా మేం చేయాల్సింది చేస్తున్నాం. బ్యాంకర్ల వైపు నుంచి సహకారం ఉండాల్సిందే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. పేద-ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం**

"పీపీపీ ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం కూడా సిద్దంగా ఉంది. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలి. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై దృష్టి సారించి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయనే విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలి. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లకు ఉన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశ పెట్టే అంశంపై ఆలోచన చేయాలి.ఇకపై రాష్ట్ర స్థాయీ బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించండి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**స్టార్టప్‌లకు బ్యాంకర్ల సహకారం.**

ఈ సమావేశంలో స్టార్టప్ కంపెనీలకు చేయూత ఇచ్చే అంశం మీద కూడా సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్టు బ్యాంకర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ సపోర్ట్ చేస్తోందని వెల్లడించారు. రాజమండ్రి స్పోక్ హబ్?కు ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, అనంతపురం స్పోక్ హబ్?కు కెనరా బ్యాంక్, విశాఖ స్పోక్ హబ్‌కు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతి స్పోక్ హబ్?కు ఇండియన్ బ్యాంక్, విజయవాడ స్పోక్ హబ్‌కు హెచ్డీఎఫ్సీ బ్యాంకులు సహకారం ఇస్తున్నట్టు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు చెప్పారు. ఇక లీడ్ బ్యాంకుగా యూనియన్ బ్యాంక్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు తన సీఎస్సార్ నిధుల నుంచి రూ. 10 కోట్లు విరాళం ఇచ్చింది. రాష్ట్ర స్థాయీ బ్యాంకర్ల సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం. ఎస?ల్ బీసీ సమావేశానికి హాజరైన వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు హాజరయ్యారు.

### గోదావరి పుష్కర పనులపై

## తొలిసారి సీఎం అత్యున్నతస్థాయి సమీక్ష



ఏర్పాట్లు చేయాలన్నారు. గోదావరి పుష్కరాలపై సమీక్షకు ముందుగా ముఖ్యమంత్రికి వేద పండింతుల ఆశీర్వచనం పొందారు. ముఖ్యమంత్రిగా తన హయాంలో 3వ మారు గోదావరి పుష్కరాలు నిర్వహించడం తన అదృష్టమని సీఎం వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా 139 ఘాట్లను నిర్మించడానికి ప్రణాళిక చేయాలన్నారు. మొత్తంగా వేర్వేరు ప్రాంతాల్లో నదీ తీరం వెంబడి 9918 మీటర్ల పొడవున 373 ఘాట్లు అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలన్నారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కర స్నానం ఆచరించేందుకు రాష్ట్రానికి వస్తారని అంచనా వేశారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్ధేశించారు.ఈ సమీక్ష కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదిరుతులు హాజరయ్యారు.

## గుజరాత్ సీన్.. కేరళలో రిపీట్

యూడీఎఫ్‌లకి వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ.. వాటి అజెండా ఒక్కటే. అదే అవినీతి, జవాబుదారీతనం లేకపోవడం. ఇప్పుడు ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం అవసరం, ఆ పని మేం చేస్తాం' అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై నమ్మకం ఉంచి.. తమతో చేతులు కలపాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శబరిమల ఆలయంలో బంగారు చోరీ గురించి ఆయన ప్రస్తావించారు. దీనిపై విచారణ జరిగేలా చూడటం 'మోదీ గ్యారెంటీ' అని పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేశ్ బర్త్‌డే..

నారాయణ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు లోకేశ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

### 26న రాష్ట్ర శాసన మండలి, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుల్లో

## రిపబ్లిక్ డే వేడుకలు

ఆవిష్కరిస్తారు.

**రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం:**

నేలపాడులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వద్ద సోమవారం ఉ.10 గం.లకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

### అప్పుడే అందరూ

## మాతృభాషను గౌరవిస్తారు

ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు.

**పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవు: కామినేని**

పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

### తనవల్లే 800 ఉరిశిక్షలు

## ఆగాయన్న ట్రంప్..

అబద్ధాలన్నారు. ఆ సంఖ్యలో మరణ శిక్షలు లేవన్నారు. న్యాయస్థానం కూడా ఇటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. దీనిపై తప్పుడు వార్తలు, ప్రకటనలను ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియా వర్గాలకు సూచించారు. ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్?లోని వందల మంది నిరసనకారులకు విధించిన ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి వల్ల అక్కడి అధికారులు రద్దు చేశారని పేర్కొన్నారు. తాను కల్పించుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవారని.. వారి ఉరిశిక్షలను తానే ఆపానని తెలిపారు. తీవ్ర చర్యలు తీసుకుంటానని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు మంత్రి లోకేశ్

గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేశ్ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. దావోస్ సహా విదేశాల్లో పర్యటిస్తూ ఏపీకి పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో రూ.25 లక్షల కోట్లకుపైగా నిధులు ఏపీకి రాబట్టారన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రిగా లోకేశ్ సేవలు అభినందినీయమన్నారు.పతనమైన విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూ, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం, తల్లికి వందనం పథకం అమలు చేసి అందరికీ విద్యను అందజేయడంలో విజయవంతమయ్యారన్నారు. మెగా డీఎస్సీకి వ్యతిరేకంగా 150కి పైగా కేసులు వేసినా వాటన్నింటినీ అధిగమించి 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ ఏడాది మరో డీఎస్సీ నిర్వహణకు సిద్ధమవుతున్నారన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యామిత్ర కిట్లు అందజేశారన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులను ఆకలి దప్పులతో మాడిస్తే, వారి కడుపు నింపేలా మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేసిన ఘనత మంత్రి లోకేశ్ దేనన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించి, విద్యా వ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేశారన్నారు.

**లోకేష్ పేరు వింటే వారి వెన్నులో వణుకు**

యువ గళం పాదయాత్రతో గత ప్రభుత్వ రాక్షస పాలనను అంతమొందించిన ఘనత మంత్రి లోకేష్ దేనని మంత్రి సవిత కొనియాడారు. ఆయన పేరు వింటేనే ఆ పాలకుల వెన్నులో వణుకు పుడుతోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, భయభ్రాంతులకు గురి చేసేవారిని ఉక్కు పాదంతో అణచి వేస్తామని హెచ్చరించారు. సకల విద్యలకు దేవత అయిన సరస్వతీ దేవి పుట్టిన రోజున మంత్రి నారా లోకేష్ జన్మదినం జరుపుకోవడం ఆనందకరమన్నారు. ఏపీ సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం, ప్రజల కోసం వైసీపీ రాక్షసులతో పోరాడుతున్న మంత్రి నారా లోకేష్ కు మరింత శక్తినివ్వాలని ఆ లోకమాత దుర్గా దేవిని కోరుకున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకు ముందు దుర్గమ్మ దర్శనానికి వచ్చిన మంత్రి సవితకు ఆలయ చైర్మన్ రాధాకృష్ణ,ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. వేదాశ్వీరచన మండపంలో మంత్రి సవితను వేదపండితులు వేదాశ్వీరచనాలు, తీర్ధ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసానికి వచ్చిన చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు పెన్నులను మంత్రి సవిత పంపిణీ చేశారు. వసంత పంచిత సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోడానికి వచ్చారు. క్యూలైన్లో ఉన్న భక్తులను మంత్రి సవిత ఆప్యాయంగా పలుకరించారు. దేవస్థానంలో చేసిన ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి సందర్భంగా చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు పేరేపి ఈశ్వర్, యర్రబోతు రమణ, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### స్వయంకృషితోనే ఎదగాలి..

## గౌరవం పొందాలి

శైలజా కిరణ్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తనను ఉద్దేశించి పాడిన పాటకు శైలజా కిరణ్ ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం శైలజా కిరణ్ మాట్లాడుతూ.. దేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లబభాయ్ పటేల్ పాత్ర ఎనలేనిదన్నారు. 565 సంస్థానాలను విలీనం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ఆయన అందించిన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మార్గదర్శి సిబ్బంది ద్వారా లక్ష మొక్కలు నాటామని.. ఇప్పుడు 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ జీవితంలో 100 మొక్కలైనా నాటాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారితో ప్రేమగా మెలగాలని సూచించారు.

### ఖైదీల మధ్య చిగురించిన ప్రేమ..

## పెళ్లికి ఎమర్జెన్సీ పెరోల్

నిర్ణయించుకున్న జంట ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. వారి అభ్యర్థనకు కోర్టు అంగీకరించడంతో పెరోల్‌పై బయటకు వచ్చినవారు నేడు ఒకటి కాబోతున్నారు. ఇంతకీ విషయం ఏంటంటే? డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన ప్రియాసేథ్ అనే యువతి 2018 నుంచి జైపుర్‌లోని సంగనేర్ ఓపెన్ జైల్లో శిక్ష అనుభవిస్తోంది. ఐదుగురిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన హనుమాన్ ప్రసాద్ అదే జైల్లో 2017 నుంచి శిక్ష అనుభవిస్తున్నాడు. ఆరు నెలల క్రితం వీరి మధ్య ప్రేమ చిగురించింది. పెళ్లితో ఒక్కటవ్వాలని నిర్ణయించుకున్నారు. తాము వివాహం చేసుకోవడానికి పెరోల్ ఇవ్వాల్సిందిగా రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం 15 రోజుల అత్యవసర పెరోల్ ఇచ్చింది. ప్రస్తుతం పెరోల్‌పై బయటకు వచ్చిన ఈ జంట రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఈరోజు వివాహం చేసుకోనుంది.

**ఏ కేసుల్లో జైలుకెళ్లారంటే...**

తన ప్రేమికుడు చేసిన అప్పును తీర్చడానికి పథకం వేసిన ప్రియ డేటింగ్ యాప్‌లో పరిచయమైన ఓ యువకుడిని ఇంటికి పిలిచి, కిడ్నాప్ చేసింది. అనంతరం ఆమె ప్రియుడు, మరో స్నేహితుడితో కలిసి బాధితుడి తండ్రికి ఫోన్ చేసి రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసింది. అతడు రూ.3 లక్షలు మాత్రమే ఇచ్చాడు. యువకుడిని విడుదల చేస్తే ఈ విషయం ఎక్కడ బయటపడుతుందనే భయంతో అతడిని హత్య చేశారు. ఆ మృతదేహాన్ని సూట్?కేస్‌లో పెట్టి కొండ ప్రాంతంలో పడేశారు. మృతదేహాన్ని కనుగొన్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. హనుమాన్ ప్రసాద్ ఓ వివాహితతో అక్రమ సబంధం పెట్టుకున్నాడు. వారి బంధానికి అడ్డొస్తున్నారనే కోపంతో మహిళ భర్తను, పిల్లలను వారితో కలిసి ఉంటున్న మరో బంధువును వేట కొడవలితో నరికి చంపాడు. ఈ కేసులో సదరు మహిళను, హనుమాన్? ప్రసాద్?ను పోలీసులు అరెస్టు చేశారు.

## దావోస్ వ్యాఖ్యల ఎఫెక్ట్..

గాజా శాంతి మండలిలో చేరాలని కెనడాకు పంపిన ఆహ్వానాన్ని ట్రంప్ వెనక్కి తీసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన నిర్ణయాన్ని వెలువరించారు. ఇప్పటివరకు ఏర్పాటైన ప్రతిష్టాత్మక బోర్డులలో గాజా శాంతి మండలి కూడా ఒకటని తెలిపారు. దావోస్‌లో ఇటీవల నిర్వహించిన సమావేశంలో కార్నీ మాట్లాడుతూ.. అమెరికా ఆధిపత్యంలో ప్రపంచం పరివర్తన వైపు కాకుండా విచ్ఛిన్నం వైపు వెళ్తుందన్నారు. ఒకప్పుడు భాగస్వామ్య దేశాల శ్రేయస్సు కోసం చేసుకున్న ఆర్థిక ఒప్పందాలను ఇప్పుడు పైస్థానంలో ఉన్నవారు ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారన్నారు. బలవంతులు తమ సొంత ప్రయోజనాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ.. అసమానమైన వాణిజ్య నియమాలను అమలుచేస్తున్నారని మండిపడ్డారు. ఇంతకాలం భౌగోళిక పరిస్థితులు, ప్రపంచదేశాలతో పొత్తులు మాత్రమే దేశ శ్రేయస్సు, భద్రతకు హామీ ఇస్తాయని నమ్మేవాళ్లమని.. ఆ నమ్మకాలు ఇక ఎప్పటికీ తిరిగి రావన్నారు.

**అమెరికా విశ్వాసం కోల్పోతోంది: జేపీ మోర్గాన్**

ప్రపంచ దేశాలపై ఇష్టారీతిన సుంకాలు విధిస్తోన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్? తీరును ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ విమర్శించింది. అంతర్జాతీయ ఆర్థిక సదస్సుకు హాజరైన జేపీ మోర్గాన్ సీఈఓ జామీ డిమోన్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలపై అమెరికా వ్యవహరిస్తోన్న విధానం వల్ల భవిష్యత్తులో ఆ దేశమే నష్టపోయే అవకాశం ఉందన్నారు. ట్రంప్ నిర్ణయాల వల్ల ప్రస్తుతం అగ్రరాజ్యం అన్నిదేశాల విశ్వసనీయతను కోల్పోతోందన్నారు. దానివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశాలన్నీ ఏకమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇటీవల చైనా పర్యటనకు వెళ్లడం, త్వరలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉండడం వంటి అంశాలను డిమోన్ ఉదహరించారు.

### ఈవో దూషించారంటూ

## కొండగట్టు ఆలయ అర్చకులు ఆందోళన

నిరసన తెలిపారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు 50 మంది అభిమానులకు ప్రత్యేక దర్శనాలు చేయించారు. ఈ విషయంలో తమపై ఈవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అర్చకులు ఆందోళనకు దిగారు. "ఈవో పరుష పదజాలంతో దూషించారు. మాకు న్యాయం చేయాలి. మా గౌరవాన్ని, ఆచార సాంప్రదాయాలు కాపాడాలి" అని అర్చకులు తెలిపారు.

## బంగ్లాలో అత్యంత దారుణ పరిస్థితులు

భయాందోళనలకు గురైంది. ఎక్కడ చూసినా అణచివేత. స్వేచ్ఛ కనుమరుగైంది. సంస్థలు బలహీనపడ్డాయి. మతతత్వ శక్తులు రెచ్చిపోతున్నాయి. మహిళలపై హింస, లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయి. దేశం భయంతో నిండిపోయింది. బంగ్లాదేశ్ నేడు రక్తంతో తడిసిన ప్రాంతంగా మారింది.

ఇటువంటి సంక్షోభ సమయంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, హింసాత్మక పాలనకు ముగింపు పలికేందుకు పోరాటం చేయాలి" అని షేక్ హసీనా పిలుపునిచ్చారు.

# ఎడిటర్ వాయిస్

## లోకేష్ 2.O..
## ట్రోల్స్ నుంచి తిరుగులేని వరకు...

విసిరిన రాళ్లనే పునాది రాళ్లుగా మార్చుకోవడం కొందరికే సాధ్యం అవుతుంది. విమర్శించే నోళ్లే ప్రశంసించేలా ఎదగడంలోనే అసలైన విజయం ఉంటుంది. టీడీపీ యువనేత, మంత్రి నారా లోకేష్‌కు ఈ మాట అచ్చుగుద్దినట్లుగా సరిపోతుంది. ట్రోల్స్, బాడీ షేమింగ్‌తో ప్రత్యర్థులు కుంగదీయాలని చూసినా.. తన అద్భుత పనితీరుతో ప్రత్యర్థులకు దీటైన సమాధానం చెప్పారు లోకేష్. ఇవాళ నారా లోకేష్ బర్త్‌డే. దీంతో ఆయన రాజకీయ ప్రస్థానంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. టీడీపీ కూడా లోకేష్ పుట్టినరోజును చాలా పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ లోకేశ్ 2.0పై చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం మంత్రిగా ఏపీ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా ఉన్న నారా లోకేష్ రాజకీయ ప్రయాణం అంత ఆషామాషీగా సాగలేదు. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ, కార్నెగీ మెలన్ లో బ్యాచిలర్స్ పూర్తి చేసిన ఉన్నత విద్యావంతుడు ఆయన. వరల్డ్ బ్యాంక్‌లో పని చేసిన అనుభవం,హెరిటేజ్ సంస్థను లాభాల బాటలో నడిపించిన ట్రాక్ రికార్డ్ ఆయన సొంతం. అలాంటి కార్పొరేట్ లగ్జరీ లైఫ్‌ను వదులుకుని, తాత, తండ్రి అడుగుజాడల్లో ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో తెరవెనుక వ్యూహకర్తగా మొదలై, ఆ తర్వాత ఎమ్మెల్సీగా, మంత్రిగా ఆయన ప్రయాణం ఒక ఎమోషనల్ రోలర్ కోస్టర్. ఐతే గడిచిన ఐదేళ్ల కాలం లోకేష్‌ను ఓ పూర్తి స్థాయి పొలిటీషియన్‌గా మార్చింది.


ప్రత్యర్థుల అంచనాలను తలకిందులు చేస్తూ యువగళం పాదయాత్రతో ప్రజల నాడి పట్టుకున్నారు. ఎండ, వాన అనకుండా వేల కిలోమీటర్లు నడిచి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ పాదయాత్రే లోకేష్‌లోని పోరాట పటిమను ప్రపంచానికి పరిచయం చేసింది. గడిచిన రెండేళ్లలో లోకేష్ తనను తాను నిరూపించుకున్నారు.ప్రధాని మోదీ సైతం నారా లోకేష్‌ను పలుమార్లు ప్రత్యేకంగా అభినందించారు. ఒకప్పుడు కేవలం చంద్రబాబు తనయుడిగా మాత్రమే తెలిసిన లోకేష్, ఇవాళ నేషనల్ పాలిటిక్స్‌లో కీ ప్లేయర్‌గా ఎదిగారు. ఎన్‌డిఏ కూటమిలో టీడీపీ ప్రాధాన్యత పెరగడంలో లోకేష్ వ్యూహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోకేష్ విజన్‌ను, పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ అభివృద్ధిపై లోకేష్ చూపిన చొరవ, సబ్జెక్ట్ నాలెడ్జ్ జాతీయ నేతల దృష్టిని ఆకర్షించింది.గతంలో ఆయన మంత్రిగా ఉన్నప్పుడే హెచ్‌సిఎల్, కియా వంటి దిగ్గజాలు ఏపీకి వచ్చాయి. ఇప్పుడు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. టిసిఎస్‌ను విశాఖకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్? పెట్టుబడిని తీసుకువచ్చి చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు సంపాదించుకున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా..స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కొత్త నినాదంతో అంతర్జాతీయ కంపెనీలను ఏపీకి క్యూ కట్టేలా చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థి లోకానికి కొత్త ఆశలను కల్పిస్తున్నాయి. నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేయడం ద్వారా తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. నిరుద్యోగుల్ని టీచర్లుగా మార్చి... వారికి ఆత్మబంధువుగా మారారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, సిలబస్?లో మార్పులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.గతంలో లోకేష్?ను అవహేళన చేసిన నేతలే ఇవాళ ఆయన పేరు వింటే వణికిపోతున్నారు. లోకేష్ తీసుకువచ్చిన రెడ్‌బుక్ సంచలనం. చట్టాన్ని అతిక్రమించి ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని, ప్రతి ఒక్కరి పేరును అందులో నమోదు చేస్తున్నామని ఆయన చేసిన హెచ్చరిక ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టిస్తోంది. ఇవాళ మనం చూస్తున్నది పాత లోకేష్‌ను కాదు.. లోకేష్ 2.0ని. మాటల్లో స్పష్టత, పనిలో వేగం, ఆలోచనలో పరిణితి ఆయనలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ భవిష్యత్ నాయకుడిగా తనను తాను నిరూపించుకుంటున్నారు. తండ్రి చాటు బిడ్డ అనే స్థాయి నుంచి, రాష్ట్రాన్ని నడిపించే సత్తా ఉన్న తిరుగులేని నాయకుడిగా లోకేష్? ఎదిగిన తీరు యువతకు స్ఫూర్తి. హ్యాపీ బర్త్ డే లోకేష్.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

### నిర్మాణం జరిగిన నెల రోజులకే
# క్రుంగిపోయిన ఫోక్స్ పేట - ఊట్ల ప్రధాన రహదారి
### శిథిల దశకు చేరిన 77.50 లక్షల రూపాయలతో నిర్మించిన 2 కిలోమీటర్ల తారు రోడ్డు









**రంపచోడవరం, విశ్వం వాయిస్ :** ప్రతీ పల్లెకు, మారు మూల గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వం రహదారులు నిర్మించి ప్రజలకు మెరుగైన సేవ చెయ్యాలనే దృక్పథంతో ముందుకు వెళ్తుంటే సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ లు కాసులకు కక్కుర్తి పడి నాణ్యత లేని రహదారులు నిర్మించి చేతులు దులుపుకుంటున్నారు. వివరాలలోకి వెళ్తే నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలోని ఫోక్స్ పేట నుండి ఊట్ల గ్రామం వరకూ నాబార్డు ద్వారా పంచాయతీ రాజ్ శాఖ రెండు కిలోమీటర్లు మేర నిర్మించిన రహదారి నిర్మించిన నెల రోజులకే చిద్రమవుతున్న పరిస్థితి నెలకొంది. గత నెలలో ప్రారంభించిన ఈ రహదారి ప్రస్తుతం బీటలు వారి రోడ్డుకు రెండు వైపుల నుండి పగుళ్ళు ఏర్పడ్డాయి. సరైన ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన రహదారి పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రయాణాలు సౌకర్యవంతంగా ఉండేదుకు నిర్మించవలసిన రహదారులు కేవలం కాంట్రాక్టర్ లకు సంబంధిత శాఖ అధికారులకు జేబులు నింపుకోవడానికే అనే విధంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన రోడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని సరైన రీతిలో రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్టులు, ప్రయాణికులు తెలిపారు.

# తండ్రికి తగ్గ తనయుడు రాష్ట్ర భవిష్యత్‌కు భరోసా నారా లోకేష్
### మంత్రిగా విజయవంతమైన పాలన - యువగళం ద్వారా ప్రజలకు దగ్గరైన లోకేష్
### తండ్రి ఆశయాలకు నిజమైన వారసుడిగా ఎదిగిన యువనేత : మండల అధ్యక్షులు చంటిబాబు

**దేవీపట్నం, విశ్వం వాయిస్ :** దేవీపట్నం మండలం ఇందుకూరుపేట తెలుగుదేశం కార్యాలయం నందు ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీడీపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యనభ్యసించిన నారా లోకేష్, గ్లోబల్ ఎక్స్‌పోజర్‌ను రాష్ట్రాభివృద్ధికి అన్వయించడంలో ముందున్నారు. రాజకీయాల్లో అడుగుపెట్టిన నాటి నుంచే ప్రజాసమస్యలపై లోతైన అవగాహన, స్పష్టమైన కార్యాచరణతో ప్రత్యేకతను చాటుకున్నారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రికార్డు స్థాయి భారీ మెజార్టీతో గెలుపొందడం ద్వారా నారా లోకేష్ తన రాజకీయ స్థాయిని నిరూపించారు. ప్రజల నమ్మకానికి ప్రతిరూపంగా నిలిచిన ఈ విజయం, ఆయనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం.మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నారా లోకేష్ పాలనలో పారదర్శకత, వేగం, ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పరిశ్రమలు, పెట్టుబడులు రప్పించడంలో కీలక పాత్ర, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానాలు, డిజిటల్ గవర్నెన్స్‌కు పెద్దపీట, రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో ముందంజ, దేశ విదేశాల్లో పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా మార్చడంలో నారా లోకేష్ అమోఘమైన పాత్ర పోషిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు తీసుకురావడంలో నారా లోకేష్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. గ్లోబల్ సంస్థలతో చర్చలు,



పరిశ్రమల స్థాపన, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన దూరదృష్టి ప్రశంసలు అందుకుంటోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు. పార్టీ శ్రేణులతో నిరంతర సంభాషణ, సమస్యలపై తక్షణ స్పందన ఆయన ప్రత్యేకత. "కార్యకర్తే పార్టీకి ప్రాణం" అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపుతున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. ప్రజాదర్బార్, గ్రీవెన్స్ సెల్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని, వెంటనే పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారు. సాధారణ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా నారా లోకేష్ ప్రత్యేక గుర్తింపు సాధించారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, ఏఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు,కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ,క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీరవేంకట సత్యనారాయణ, అరకు పార్లమెంట్ అధికారిక ప్రతినిధి కారం పోచమ్మ,అరకు పార్లమెంట్ కొమరం మల్లేశ్వరరావు,నియోజకవర్గ ఉపాధ్యక్షులు అడబాల వీరభద్రం,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్నదోర,ఐటీడీపి మండల అధ్యక్షులు మద్దేటి అంజిరెడ్డి, ఐటీడీపి ప్రధాన కార్యదర్శి తాళ్లూరి కుటుంబారెడ్డి,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మిర్తివాడ వీరబాబు, మండల ఆర్గనైజేషన్ కార్యదర్శి కొనుతుల చిట్టిబాబు, మండల ప్రచార కార్యదర్శి పిరుగని ఏసు, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, తెలుగు యువత కార్యదర్శి కమిశెట్టి శ్రీను, మండల రైతు కార్యదర్శి గానిశెట్టి వీరబాబు, ఇందుకూరుపేట సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరావు మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి బూత్ ఇంచార్జ్ పుట్టపల్లి మల్లేశ్వరరావు, బూత్ ఇంచార్జ్ పాతాళ పండు, ఇందుకూరు పేట గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుల వాసు, మంటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు రాచ శ్రీను కొండమోదలు గ్రామ కమిటీ అధ్యక్షులు కొనుతుల బాబురావు ఇందుకూరు గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధా శ్రీనివాస్ రావు, శరభవరం గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కాల భూరయ్య గారు,మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాస్, జోగి చిన్న కాసు, బూత్ ఇంచార్జ్ యాంద్రా ఆంజనేయులు, మండ సతీష్, కోసు శాంతకుమారి, అడ్డాల వెంకటలక్ష్మి, గుర్రం శివ, ఈత శివాజీ, కొమ్మాన శ్రీను, గార్లంక సూర్యారావు, పంది అరవలరాజు, పెనుముచ్చు భవాని, పుడు రాజు, మహిళ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# క్రైం వాయిస్

## భద్రాచలం సబ్‌రిజిస్ట్రార్ అరెస్టు
### బూర్గంపాడులో అధికారిగా ఉన్నప్పుడు అక్రమాలు!




**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాచలం సబ్‌రిజిస్ట్రార్ ఖదీర్‌ను అరెస్టు చేసినట్లు అవినీతి నిరోధక శాఖ (అనిశా) ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఎస్పీ వై.రమేశ్ గురువారం తెలిపారు. ఖదీర్ ఇంతకుముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు సబ్‌రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. ఆ కార్యాలయంపై అప్పట్లో పలు ఆరోపణలు రావడంతో గతేడాది జూన్‌లో అనిశా అధికారులు దాడులు చేశారు. ప్రైవేటు వ్యక్తులు కార్యాలయంలో ఉండి నిబంధనలకు విరుద్ధంగా లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై అప్పటి నుంచి విచారణ కొనసాగుతోంది. కొన్ని నెలల క్రితం ఖదీర్ భద్రాచలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారిగా బదిలీపై వచ్చారు. ఆయన బూర్గంపాడులో విధులు నిర్వహించినప్పుడు వేరే వ్యక్తులు, సిబ్బంది ద్వారా అక్రమంగా బ్యాంకు లావాదేవీలు సాగించారని, లంచం తీసుకున్నట్లు గుర్తించామని డీఎస్పీ వివరించారు. ఈ క్రమంలో గురువారం భద్రాచలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆయనను అదుపులోకి తీసుకున్నామని, మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని వెల్లడించారు.

## రుణం చెల్లించలేదని ఇల్లు జప్తు..
### ఫైనాన్స్ సంస్థ తీరుతో యజమాని ఆత్మహత్య

**పెదపారుపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఇల్లు జప్తు చేసిందనే అవమాన భారంతో ఇంటి యజమాని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలంలోని యలమర్రులో శుక్రవారం ఇది జరిగింది. గ్రామానికి చెందిన హరి ఓంప్రసాద్ (44) ఇంటి నిర్మాణం కోసం రెండేళ్ల క్రితం రూ.10,98,000 విజయవాడలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకున్నారు. ఇందులో కొంత చెల్లించారు. గత సంవత్సరం నుంచి ఆర్థిక ఇబ్బందుల వల్ల మిగతా రుణం కట్టలేకపోయారు. దీంతో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు కోర్టుకు వెళ్లగా అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయి. గురువారం ఉదయం ఓంప్రసాద్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు వాటిని చూపించి.. ఇంటి గోడకు ఉత్తర్వుల ప్రతిని అంటించి ఇంటికి తాళం వేశారు. ఈ అవమానాన్ని భరించలేక ఓంప్రసాద్ శుక్రవారం తెల్లవారుజామున గ్రామంలోని రామాలయం గుమ్మానికి ముందు ఉన్న గేటుకు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య స్వప్న, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఓంప్రసాద్ వ్యవసాయ కూలీ. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీధర్‌బాబు తెలిపారు.

### విషం తాగి.. ఒకే కుటుంబానికి చెందిన
## ముగ్గురి ఆత్మహత్య



**జియ్యమ్మవలస, విశ్వం వాయిస్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జియ్యమ్మవలస మండలం వనజ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. విషం తాగి బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం. మృతులను మీనాక మధు (35), ఆయన భార్య సత్యవతి (30), కుమారుడు మోస్య (4)గా గుర్తించారు. కొనఊపిరితో ఉన్నఏడేళ్ల బాలిక ఆయుషను ముందుగా జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం, తరచూ ఫిట్స్ వస్తూ ఉండటంతో మరింత మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. దంపతుల మధ్య గొడవే ఆత్మహత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విశాఖలో నకిలీ కరెన్సీ నోట్ల పట్టివేత

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖ రైల్వేస్టేషన్‌లో నకిలీ కరెన్సీ నోట్లను పోలీసులు పట్టుకున్నారు. విశాఖ జీఆర్పీ ఇన్స్‌పెక్టర్ ధనంజయనాయుడు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో గురువారం సాధారణ తనిఖీలు చేపట్టగా.. ఇద్దరు యువకుల వద్ద నకిలీ నోట్లు గుర్తించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సునీల్, ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన నితీశ్‌కుమార్ వద్ద రూ.200 నకిలీ నోట్లను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ నోట్ల విలువ రూ.3,32,200 అని పోలీసులు తెలిపారు.

## కొట్టేసింది రూ.2 కోట్లు.. విదిల్చింది రూ.613
### సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి విలవిల
### మరో ఐటీ ఉద్యోగి నుంచి రూ.1.40 కోట్లు..

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పెట్టుబడులు పెడితే లాభాలు భారీగా వస్తాయంటూ మాయమాటలతో వంచించి.. వేర్వేరు ఉదంతాల్లో సైబర్ నేరగాళ్లు ఇద్దరి నుంచి రూ.కోట్లు కొల్లగొట్టారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి టీఎన్‌జీవో కాలనీకి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్(44) నుంచి రూ.2.14 కోట్లు కొట్టేశారు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. అతనితో సైబర్ నేరగాళ్లు గతఏడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల ద్వారా ఓ మహిళలా పరిచయం పెంచుకున్నారు. తాను స్టాక్ ట్రేడింగ్ ద్వారా బాగా లాభాలు సంపాదిస్తున్నట్లు 'ఆ మహిళ' మాయమాటలతో నమ్మించింది. అనంతరం సైబర్ నేరగాళ్లు ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించారు. డిసెంబరు 12న తొలిసారి రూ.31.5 లక్షలు పెట్టుబడిపెట్టగా లాభాలు చూపించారు. మరిన్ని పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని చెప్పగా.. అతను రెండోసారి రూ.42.27 లక్షలు బదిలీ చేశారు. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా, లాభంలో 30% పన్ను యూఏఈ ప్రభుత్వానికి కట్టాల్సి ఉందని, మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సూచించారు. యాప్‌లో వర్చువల్‌గా కనిపించే లాభాలను నమ్మిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. ఆఫీసులో తోటి ఉద్యోగుల నుంచి రూ.90 లక్షల రుణం తీసుకుని పంపారు. కుటుంబసభ్యుల దగ్గర నగదు తీసుకోవడంతో పాటు కొన్ని ఆస్తులు అమ్మి మొత్తంగా 8 దఫాల్లో రూ.2.14 కోట్లు పంపారు. అయితే డబ్బు విత్‌డ్రా కోసం ప్రయత్నించగా, అదనంగా రూ.68 లక్షలు కట్టాలని చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించారు. ఆ 'మహిళ' ఫొటోను ఇంటర్నెట్‌లో వెతగ్గా, ఓ సామాజిక మాధ్యమ ప్రొఫైల్ నుంచి సేకరించినట్లు తేలింది. ఈ మేరకు నకిలీ ప్రొఫైల్ సృష్టించి మోసం చేసినట్లు తెలుసుకొని సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలో బాధితుడికి లాభం కింద కేవలం రూ.613 బదిలీ చేయడం గమనార్హం.

**ముందు రూ.10 వేల పెట్టుబడి పెట్టించి**

ఓ ఐటీ ఉద్యోగి రూ.1.40 కోట్లు పోగొట్టుకున్న ఉదంతమిది. కూకట్‌పల్లి వివేకానందనగర్‌కు చెందిన అతను సామాజిక మాధ్యమాల్లో ట్రేడింగ్ నైపుణ్యం గురించి వచ్చిన ప్రకటన చూశారు. అందులోని ఫోన్? నంబర్లను సంప్రదించగా.. ప్రొఫెసర్ దిలీప్ కుమార్, జయాసింగ్ పేరిట ఇద్దరు పరిచయమయ్యారు. అతనితో ఒక యాప్ డౌన్‌లోడ్ చేయించి.. తొలిసారి రూ.10 వేల పెట్టుబడి పెట్టించారు. లాభం రావడంతో నమ్మిన ఐటీ ఉద్యోగి గతఏడాది అక్టోబరు నుంచి డిసెంబరు వరకు రూ.1.40 కోట్లు బదిలీ చేశారు. లాభాలొస్తాయనే నమ్మకంతో, కష్టపడి సంపాదించిన ఆస్తులు అమ్మి పెట్టుబడులు పెట్టారు. విత్‌డ్రాకు ప్రయత్నిస్తే మరింత డబ్బు కట్టాలని మెలిక పెట్టడంతో.. మోసపోయినట్లు గుర్తించి సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం, 24 జనవరి 2026




www.viswamvoice.com



### ఆత్మృత ఆర్భాటాలతో

## డమ్మీ కాంట్రాక్టర్ జేబు కాసుల కలకల...

**మండపేటకు ఎన్నడూ లేని సాంస్కృతిని తీసుకువచ్చిన మున్సిపల్ కమిషనర్ ... విద్యుత్ శాఖకు ఉన్న నిధుల పొదుపు ఈయనకి లేదా...**

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘంలో ఎటుచూసినా దుర్వాసన, అపరిశుభ్రత, పట్టింపులేనితనంతో ఏదో ముందుకు పోతుందిలే అన్నట్లుంది. ఈ పురపాలక సంఘం చరిత్ర చూస్తే ఘనకీర్తి ఘటించిన అనేకమైన ఆధారాలున్నాయి. కానీ ప్రస్తుత నాయకులు, అధికారులు పట్టింపులేని తనంతో పురప్రజలకు ఇది ఘనకీర్తి కలిగిన మండపేట కాదా! అనే అనుమానం వచ్చిందంటే పనితీరు ఏవిధంగా దిగజారిపోయిందో అర్థంచేసుకోవచ్చు. దీనికి గల కారణాలు పరిశీలిస్తే విచ్చలవిడిగా ప్రజా ధనాన్ని వృధాచేస్తున్న కమిషనర్, అధికార యంత్రాంగం అనేది పలుమార్లు మున్సిపల్ కౌన్సిల్లో ఎక్స్ అఫీషియో మెంబర్లు వేగుళ్ల జోగేశ్వరరావు, తోట త్రిమూర్తులు ప్రస్తావన చేసిన దాఖలాలు అనేకం, అదే క్రమంలో పురపాలక సంఘం నిధుల నుండి అవకాశాన్ని ఆసరాగా అందుపుచ్చుకున్న మున్సిపల్ కమిషనర్ ఎప్పుడూ లేని విధంగా కొత్తగా 4చక్రాల వాహనమైన జీప్ ని అద్దెకు తెచ్చి ఆ జీప్ లో మైక్ సెట్ ను అమర్చి బహిరంగ ప్రకటనతో పురప్రజలకు విజ్ఞప్తి అంటూ మున్సిపాలిటీకి ప్రజలు చెల్లించవలసిన పన్నుబాకీయిలను చెల్లించాలని చేస్తున్న ప్రచారంలోనే డొల్లతనం, ప్రజాధనం దుర్వినియోగం కనిపిస్తుందని ప్రజలు బాహాటంగానే జీపు వెనకాలే చెప్పుకోవడం కొసమెరుపు. ఈ కొసమెరుపు సంగతిని తెలుసుకొనే ప్రయత్నంలో విశ్వంవాయిస్ కి ప్రజల నుంచి ఆలోచనతో కూడిన ప్రజాధనాన్ని కాపాడే వాస్తవాలను తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో ఉన్న ప్రతి గృహానికి పన్ను విధిస్తారు ఆ పన్నులు ఉన్న ప్రతి నివాసానికి విద్యుత్ అత్యంత అవసరమే కదా అలాంటప్పుడు కమిషనర్ ఎక్కువ ఖర్చుతో కూడిన 4 చక్రాల వాహనంతో ప్రచారం చేస్తుంటే కమిషనర్ హోదా కన్నా ఒక మెట్టు కింద హోదా



ఉన్న విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ 2 చక్రాల మోటార్ వాహనంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసుకుంటూ ప్రతి గృహానికి తెలిసే విధంగా ప్రతి వీధులలోకి వెళుతుంది, మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన జీప్ కు నెలకు సుమారు 35వేల నుంచి 40వేల వరకు అవసరం ఉండొచ్చు. ఇలా వేలల్లో ప్రజాధనాన్ని ఖర్చు పెడుతున్నప్పటికీ రావిచెట్టు వద్ద ఉన్న మున్సిపల్ లైబ్రరీ వెనక విధులలో నుంచి ధర్మగుండం చెరువు ఎదురుగా ఉన్న పురవీధుల్లోకి వెళ్లగలుగుతుందా..? అదేవిధంగా 13వ వార్డు పరిధిలో ఉన్న అంకసాని చెరువు వద్ద గల కుక్కలవారి వీధి, మునినవారి వీధి, తెనుకుల వారి వీధి, జమ్మిచెట్టు ఎదురుగా ఉన్న శెట్టిబలిజ వాడల వీధులలోకి ఇలా అనేక ఇరుకు వార్డులు ఉన్న ఈ పురపాలక సంఘ పురవీధులలోకి ఒకవేళ తీసుకువెళ్లినా ఇరుకు సంధుల్లో తిరగాలంటే సగం డీజిల్ అక్కడే ఖర్చు అవ్వడమే కాకుండా కాలయాపనతో కూడిన డొల్ల వైఖరిగా ఉంది అంటూ మున్సిపల్ అధికారులు తీరుని ఎండకడుతూ విద్యుత్ శాఖా అధికారుల ఆలోచనలకి జై కొడుతున్నారు. మండపేటలో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు జాయినింగ్ నుంచి కూడా అపార అనుభవం కలిగిన అనుభవజ్ఞుడైన సీనియర్ అంటూ తాను ఏమిచేసినా పట్టించుకోకుండా గుడ్డి నమ్మకంతో మున్సిపల్ చైర్ పర్సన్ నూక దుర్గారాణి ఉండటం వల్లే కొత్త పద్ధతి అంటూ ఎప్పుడు లేని విధంగా మండపేట మున్సిపాలిటీకి ఖర్చులు ఎక్కువైపోతున్నాయి అని బాహాటంగానే ప్రజలు చీధరించుకుంటున్నారంటేనే అర్థంచేసుకోవచ్చు. న్యూస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ పురపరిపాలన సౌలజ్యం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, అభివృద్ధి కోసం పన్నుల రూపంలో కడుతున్న ప్రజాధనంతో ఏర్పాటు చేసిన 4చక్రాల వాహనం పురపాలక సంఘం, జిల్లాల పరిధులు దాటి తెప్పించడం వెనక ఉన్న కారణాన్ని పరిశీలిస్తే డమ్మీ కాంట్రాక్టులతో జేబులు నింపుకుంటున్నారు అనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. జిల్లాలోనే మండపేట పురపాలక సంఘం పన్నుల వసూళ్లలో 85 శాతం పైగా డీసీబీ వసూళ్లు అవుతాయని పేరు ఉన్న ఇక్కడ జిప్ వంటి వాహనాలు అవసరం ఉండకపోయినా కొత్త పద్ధతిలో ముందుకు సాగుతున్న తీరు పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. పట్టణ నిరుద్యోగ యువతకు అవకాశాలు ఏర్పాటు చేయడంలో పురప్రజలు ఓట్లు వేసి నెగ్గించిన కౌన్సిల్ ప్రతినిధులు, నాయకులు పట్టణ నిరుద్యోగ యువతకు అన్యాయం చేస్తున్నారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఏ అధికారైనా సరే పనిచేసే శాఖ అభివృద్ధికి కృషిచేస్తూ ప్రజలమన్ననలు పొందాలే తప్ప ఆర్భాటప్రచారాలు చేసే రాజకీయ నాయకుల వలె ప్రవర్తించడం అనేది రాబోయే రోజుల్లో ఒక నిర్దిష్టమైన మంచి సంకల్పంతో ముందుకు వచ్చే యువ అధికారులకు మండపేట పురపాలక సంఘం వేదికగా నిలవరాదని దీనికి కావలసిన చర్యలు రీజనల్ డైరెక్టర్ కం అప్పీలేట్ కమీషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కొత్తగా ఏర్పడిన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఇరువురు తీసుకుంటే మండపేటకు మరింత మేలు చేసినట్లవుతుందని పుర ప్రజలు అభిగతం.

## నగరాన్ని క్రీడా హబ్ మార్చేందుకు కృషి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరాన్ని క్రీడా హబ్ మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ని జిల్లా క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో రూ. 13,76,00,000 రూపాయలతో నిర్మించనున్న మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి విశేషంగా కృషి చేసినందుకు వారంతా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ని కలిసి అభినందనలు తెలిపారు. నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులు కేలం శ్రీనివాస్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీరా గంగాధరరావు, సిటీ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు, కోచ్ ఎల్ అనిల్, వ్యాయామ అధ్యాపకులు పిఎ కిషోర్బాబు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు సీహెచ్ రమేష్, ఎస్ శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### 25న కొమరగిరిపట్నంలో

## ఘనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో ఉన్న శ్రీ గణపతి ప్రయోక్త బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో జనవరి 25వ తేదీ ఆదివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రామ్మూర్తి, సొసైటీ అధ్యక్షులు మెట్ల రమణబాబు తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా భక్తులకు పసుపు, కుంకుమ ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రథోత్సవానికి అనుబంధంగా స్వామివారి పల్లకి ఊరేగింపు, త్రిశూల స్నానం, పుష్పయాగం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళవారం వరకు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ వేడుకల ద్వారా గ్రామం భక్తిమయ వాతావరణంతో నిండిపోతుందని అన్నారు. రథోత్సవ వేడుకలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో కొమ్మూరి సత్తిబాబు, నిమ్మకాయల సుబ్బారావు, గుర్రం నరసింహమూర్తి, కడలి శీను, బల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పురుషోత్తపట్నం వంగలపూడి గ్రామాలలో

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం పురుషోత్త పట్నం, వంగలపూడి గ్రామాలలో ఏవో గౌరీదేవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఏ శశి బిందు హాజరై వరి, మొక్కజొన్న సాగులో చేపట్టవలసిన సంరక్షణ సస్య పోషణ విధానాలను రైతులకు వివరించారు. రైతులందరూ పంట నమోదు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. అనంతరం రామచంద్రపురం సొసైటీని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సొసైటీ డైరెక్టర్ మండ వెంకటేశ్వరరావు, వి ఏఏ సుధీర్, రేష్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్‌లోకి మండపేట

### ఎస్పీ, డీఎస్పీ లతో సర్కిల్ పోలీసులు సమావేశం



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి తూర్పు గోదావరి జిల్లాలో గత ఏడాది డిసెంబర్ 31న విలీనం అయింది. ఈ నేపథ్యంలో పోలీస్ సబ్ డివిజన్ రామచంద్రాపురంలో కొనసాగింది. కాగా శుక్రవారం నుండి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్‌లోకి మారింది. ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు అనపర్తి నియోజక వర్గం లోని అనపర్తి, బిక్కవోలు, పెదపూడి పోలీస్ స్టేషన్ లు ఉన్నాయి. వీటి తో బాటు మండపేట టౌన్, రూరల్ సర్కిల్ లోని మండపేట టౌన్, మండపేట రూరల్, రాయవరం, అంగర పోలీస్ స్టేషన్ లు ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉంటాయి.ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ , ఈస్ట్ జోన్ డీఎస్పీ బి. విద్యాలను రూరల్ సీఐ పి.దొరరాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సర్కిల్ ఎస్ఐలు వి.కిషోర్, డి.సురేష్‌బాబు, హరీష్‌లతో కలిసి వెళ్ళారు. సర్కిల్ పరిధి లో శాంతి భద్రతలు పరిపాలన కి సంబంధించిన వివిధ అంశాలను డీఎస్పీ బి.విద్యతో చర్చించారు. బొమ్మూరు లోని ఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో భేటీ అయ్యారు. మండపేట నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో విలీనం కావడం తో ఇక పోలీస్ కార్యకలాపాలు తూర్పు గోదావరి జిల్లా పోలీస్ పరిధిలో ఉంటాయనీ రూరల్ సిఐ దొర రాజు స్పష్టం చేశారు.

## రాయవరంలో శతాధిక వృద్ధుడి మరణం



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పడాల సత్తి రెడ్డి తండ్రి శతాధిక వృద్ధులు పడాల పెద సోమిరెడ్డి (101) శతాధిక వసంతాలు బ్రతికి గురువారం తనువు చాలించారు. గత కొద్ది అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన ఆయన గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా కరోనా సమయంలో చిన్న కుమారుని మరణం ఆయన మరింత కృంగదీసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయనకు కుమారులు, కుమార్తెలు, మనుమలు, మునిమనువళ్ళు, మనుమరాళ్ళుగా మూడు తరాలను చూడడం గొప్ప విషయం.. నేటి ప్రజల జీవన విధానం, ఆహారపు అలవాట్లతో అంత కాలం జీవించడం సాధ్యమయ్యే విషయం కాదని గ్రామంలోని పలువురు చర్చించుకుంటున్నారు.

## లోకేష్ జన్మదినం సందర్భంగా రక్తదాతగా మారిన బొడ్డు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యశాఖమాత్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి రక్తదాతగా మారి తెలుగు తమ్ముళ్లకు మరింత తోడ్పాటునందించారు. శుక్రవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి తెలుగు తమ్ముళ్లు, విజెఎస్ ఫార్మసీ కాలేజీ విద్యార్థులు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం రక్తదాతలకు రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, డాక్టర్ గోరంట్ల కిరణ్, తెదేపా జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసి, అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య సంగ్రామంలో

## నేతాజీ సేవలు చిరస్మరణీయం : మంత్రి వాసంశెట్టి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంత్రి సుభాష్ రామచంద్రపురం శివాలయం వీధిలోని నేతాజీ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహానాయకుడని కీర్తించారు. 'నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అనే నినాదంతో కోట్లాది భారతీయుల్లో దేశభక్తి జ్వాలలు రగిలించారు. ఆయన త్యాగం, ధైర్యం, దేశప్రేమ నేటి తరానికి మార్గదర్శకం" అని మంత్రి పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ చూపిన నాయకత్వం, ఆజాద్ హింద్ సేన స్థాపన, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని మంత్రి తెలిపారు. యువత నేతాజీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు నేతాజీ సేవలను స్మరించుకుంటూ ఆయన బాటలో నడవడమే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ , జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ నాయుడు, కడియాల రాఘవన్, పెంకే సాంబశివరావు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్ కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా

## శ్రీ పళ్ళాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** యువనాయకులు భవిష్యత్ తరాల నాయకుడు ఐటి మరియు విద్యాశాఖ మాత్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ పళ్ళాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేయించి లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు విరసిల్లి వికసిత్ ఆంధ్రప్రదేశ్‌ని మరింత ముందుకు తీసుకెళ్తారని కోరుకుంటూ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాలు చేయటం జరిగిందని మండల కూటమి నాయకులు తెలియజేశారు.

### బారసాల కార్యక్రమంలో పాల్గొన్న

## బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరంలో జనసేన పార్టీ సీతానగరం మండలం మహిళా అధ్యక్షురాలు గోకాడ సూర్యావతి మనవడి బారసాల కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బి.జె.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞాననిధిలో జ్ఞానసరస్వతికి ప్రత్యేక పూజలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జ్ఞాననిధి విద్యా సంస్థలో మాఘ శుద్ధ పంచమి సందర్భంగా సరస్వతీ పూజ ఘనంగా జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని అమ్మ వారినకి ప్రత్యేక పూజలు చేశారు. దాసరి మంగరాజు, ప్రసన్నలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు తమ విద్యా సామగ్రిని అమ్మవారికి సమర్పించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఫణి, దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ప్రేమ, శాంతి, విధేయతే క్రీస్తు బోధనలు...

### ఏసుక్రీస్తు మహిమ ఆవరణలో పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలు : సంగీత పాల్

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రేమ,శాంతి, సమాధానం దేవుని యొక్క నిజత్వాన్ని తెలియజేయుట కోరకూ, ప్రతి ఒక్క కుటుంబం ఆశీర్వదించబడి, సంతోషాలతో క్షేమ కర్మలతో ఉండాలని ఈ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని సంగీత పాల్ పేర్కొన్నారు.ఏసుక్రీస్తు మహిమ ఆవరణ చర్చి వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండపేట పెద్దకాలవ వంతెన వద్ద ఉన్న ఏసుక్రీస్తు మహిమ ఆవరణంలో పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలు ఏడు రోజులపాటు జరుగుతాయని,ఆదివారం 25వ తేదీ నుండి మొదలై శనివారం 31వ తేదీ వరకు ఈ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రైస్తవ మహాసభల్లో ప్రజలు పాల్గొని



దేవుని ఆశీర్వాదాలు పొందాలని అని కోరారు. ఈ సభలలో ప్రసంగించేందుకు పలు రాష్ట్రాల నుండి వర్తమానికులు వచ్చి ప్రసంగిస్తారని సంగీత పాల్ తెలిపారు. అనంతరం ధర్మ వీర్ పాల్ మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా ఈ ప్రాంగణంలో ఈ సభలు నిర్వహించడం జరుగుతుందని సభలలో పాల్గొనే అనేకమంది దేవుని ఆశీర్వాదాలు పొందుతారని అన్నారు. సభలో పాల్గొనే వారి సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సభలకు విచ్చేయు వారికి భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సభలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా ప్రిన్స్ లీ, వాసంశెట్టి కిరణ్ పాల్, మేడిశెట్టి సత్తిబాబు, పిల్లి పరంజ్యోతి, చాపల వీరబాబు, పలివెల సుధాకర్, పెందుర్తి కిషోర్, లంక వెంకన్న, పువ్వల వినోద్, బొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్ — VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శనివారం, 24 జనవరి 2026
www.viswamvoice.com


అనాథ పిల్లల జీవితాల్లో

# ఆనంద కాంతులు నింపిన మంత్రి సుభాష్

**మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 70 మంది విభిన్న ప్రతిభావంతులకు నూతన వస్త్రాలు అందించిన మంత్రి**
**ప్రత్యేక పూజలు, అన్న, వస్త్రదాన సేవా కార్యక్రమాలు నిర్వహించిన మంత్రి సుభాష్**




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సేవే నిజమైన వేడుక పిల్లల చిరునవ్వులే అసలైన బహుమతిగా భావించి రాష్ట్ర విద్య, ఐటీ, మానవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గంలో హృదయాన్ని తాకే సేవా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. రాజకీయానికి మానవత్వం జోడించిన లోకేష్ సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేలా ఈ కార్యక్రమాలు సాగాయి. ముచ్చుమిల్లిలోని న్యూ లైఫ్ ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్న 70 మంది తల్లిదండ్రులు లేని విభిన్న ప్రతిభావంతులైన పిల్లలను మంత్రి సుభాష్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌కీ తీసుకెళ్లి వారికి నచ్చిన వస్త్రాలను స్వయంగా కొనుగోలు చేసి పిల్లలుకు అందజేశారు. మంత్రి సుభాష్ గత ఏడాది కూడా ఇదే షాపింగ్ మాల్‌లో వారికి నూతన వస్త్రాలు కొనిచ్చిన సంగతి తెలిసిందే. స్వయంగా రాష్ట్ర మంత్రి తమను వెంటబెట్టుకుని షాపింగ్ మాల్‌కి తీసుకెళ్లి వస్త్రాలు కొనివ్వడం పట్ల వారంతా ఆనందంతో నిండిపోయారు. యువతకు, విద్యార్థులకు మంత్రి లోకేష్ జన్మదినం ఒక పండుగలా, ఆ పిల్లల జీవితాల్లో తీపి జ్ఞాపకంగా నిలిచి పోవాలని మంత్రి అభిలసించారు. తల్లిదండ్రుల ఆదరణ లేని ఆ పిల్లలు, "మాకు కూడా ఎవరో ఉన్నారు" అనే భావనతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. కొత్త బట్టలు తీసుకుని చిరునవ్వులతో మంత్రిని చుట్టుముట్టిన ఆ క్షణాలు అక్కడున్న ప్రతి ఒక్కరి మనసును కదిలించాయి. పిల్లల కళ్లలో మెరిసిన ఆనందం చూసి న్యూ లైఫ్ నిర్వాహకులు అలెగ్జాండర్, ప్రిస్కిల్లా దంపతులు మంత్రి సుభాష్‌కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ లోకేష్ సేవా భావం మానవత్వానికి ప్రతీక. ఆయన జన్మదినాన్ని పేద పిల్లల జీవితాల్లో ఆనందం నింపే రోజు చేయడమే నిజమైన శుభాకాంక్షలు. పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మా సేవలకు అతిపెద్ద ప్రతిఫలం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. లోకేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, విద్యాభివృద్ధిలో తీసుకొస్తున్న సంస్కరణలు, సమాజానికి చేస్తున్న సేవలు, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడంలో ప్రధాన భూమిక పూజించారని ప్రశంసించారు. మంత్రి లోకేష్ కు ఆ విద్యార్థులు నిండు మనసుతో మా లోకేష్ అన్నకు హ్యాపీ బర్త్డే అంటూ పాట రూపంలో శుభాకాంక్షలు తెలియజేశారు.



**న్యూ లైఫ్‌లో అన్నదానం**
**శివాలయంలో ప్రత్యేక పూజలు**
**ఏరియా ఆసుపత్రిలో వస్త్ర దానం**

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ సమక్షంలో మంత్రి సుభాష్ చేతుల మీదుగా రోగులకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ముచుమిల్లిలోని న్యూ లైఫ్ దివ్యాంగుల ఆశ్రమానికి వెళ్లి స్వీట్లు పంచి, అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ 200 ప్లేట్లు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేటలో ఏపీ మంత్రి నారా లోకేష్‌కు

# వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ సతీష్ నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనల మేరకు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గోదావరి నది మధ్యలోని ఇసుక తిన్నలపై సాండ్ ఆర్ట్ రూపొందిస్తూ లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వినూత్న సాండ్ ఆర్ట్ కార్యక్రమాన్ని చూసిన ప్రజలు, యువత విశేషంగా ఆకర్షితులయ్యారు. కార్యక్రమాన్ని తిలకించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సతీష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు యువతలో కొత్త ఆలోచనలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, విద్యారంగ సంస్కరణల పట్ల యువతకు అపారమైన విశ్వాసం ఉందని వారు పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్

# జయంతి వేడుకలు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వాడపాలెంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు బిజెపి ఆత్మ కమిటీ డైరెక్టర్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు పాలాటి మాధవ స్వామి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు వాడపాలెంలో ఘనంగా జరిగాయి దీనికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం విచ్చేశారు ముందుగా వాడపాలెం గ్రామంలో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆరెస్సెస్ ఖండ ప్రముఖ్ తొగరు సీతారామాంజనేయులు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు ఆజాద్ హింద్ ఫౌజు దళపతి నేతాజీ అఖండ భారత జాతి కన్న మరో శివాజీ సాయుధ సంగ్రామమే న్యాయమని నమ్మి, స్వతంత్ర భారతావని మన స్వర్గమని చాటి, ప్రతి భారతీయుడు ఒక సైనికుడై దేశం కోసం ప్రాణార్పణ చేయాలని పిలుపునిచ్చి,"జై హింద్" నినాదంతో హింద్ ఫౌజును నడిపించిన వీరుడని గగనశిగలకు ఎగసి కనుమరుగైన అమర విప్లవ యోధుడని కొనియాడారు. ఈ రోజు దేశమంతా నేతాజీ జన్మదినాన్ని పరాక్రమ్ దివస్గా జరుపుకుంటోంది. ఆయన ఆదర్శాలు, ధైర్యం, త్యాగం ఇప్పటికీ యువతకు ప్రేరణ. ఆజాద్ హింద్ ఫౌజ్‌తో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఆ మహానుభావుడి స్ఫూర్తి ఎన్నటికీ మరువలేనిదని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి కొత్తపేట మండల అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు, గొలకోటి వెంకటేశ్వరరావు, సింగినీడి గోవింద స్వామి, పచ్చి పులుసు వెంకటేష్ గుప్తా, శ్రీఘాకోళ్ళపు భీమేశ్వరరావు, బండారు చిన గంగరాజు, కట్టా శ్రీనివాసరావు, భమిడిపాటి లక్ష్మీ నారాయణ, పెదపూడి బాపిరాజు, ఆదిన సూర్య నారాయణ, సుతాపల్లి అచ్చియ్య, సలాది రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి

# దివ్య కల్యాణ మహోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా, భక్తిమయంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో రాబోయే దివ్య కల్యాణ మహోత్సవానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ విశిష్టత పెరుగుతున్న కొద్దీ ప్రతి ఏడాది భక్తుల తాకిడి అధికమవుతోందని, అందుకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గతంలో ఎదురైన సమస్యలు మరల పునరావృతం కాకుండా అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని, భక్తుల సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల భద్రత, సౌలభ్యం, దర్శన ఏర్పాట్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక శిబిరాలు, తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అలాగే రవాణా, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత, అగ్నిప్రమాద నివారణ, సీసీటీవీ



పర్యవేక్షణ, విద్యుత్ మరియు నీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అందరి సహకారంతో దివ్య మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సమీక్షకు ముందు జిల్లా కలెక్టర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. అనంతరం పాత రథాన్ని, ఆర్డబ్ల్యూఎస్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ అంతర్వేది క్షేత్రం నవ నరసింహ క్షేత్రాలలో ఒకటని, ప్రధాన దేవత విగ్రహం పశ్చిమ దిశగా ముఖం తిరిగి ఉండటం ప్రత్యేక విశిష్టతగా పేర్కొన్నారు. సుదర్శన చక్రాన్ని కడిగిన చక్రతీర్థం స్థానికంగా ఉందని, ఆ తీర్థంలో స్నానం చేస్తే పాపాలు తొలగుతాయనే భక్తుల నమ్మకం ఉందన్నారు. రథసప్తమి నుంచి మాఘ పౌర్ణమి వరకు సుమారు తొమ్మిది రోజుల పాటు దివ్య కల్యాణోత్సవాలు జరుగుతాయని, ఈ కాలంలో లక్షలాది మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి హాజరవుతారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు 1350 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరికీ అన్నదాన సత్రాల ద్వారా ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు, కల్యాణాన్ని భక్తులు స్పష్టంగా వీక్షించేలా తాత్కాలిక పందిళ్లు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఎల్‌డి స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కల్యాణోత్సవాన్ని దర్శిస్తే వివాహ సంబంధిత సమస్యలు తొలగి కుటుంబ శాంతి, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసమన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.1.85 కోట్ల వ్యయంతో నాలుగు సీసీ రోడ్లు, రెండు బీటీ రోడ్లు నిర్మించి రాబోయే రథోత్సవానికి బైపాస్ రోడ్డును సిద్ధం చేసినట్లు ఈఈ రామకృష్ణ రెడ్డి తెలిపారు. కేవలం 20 రోజుల్లో రికార్డు స్థాయిలో ఈ పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో కె.మాధవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపి ఎన్‌జిజిఓ క్యాలెండర్, డైరీ

# ఆవిష్కరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపి యన్‌జిజిఓ యాస్ కొత్తపేట యూనిట్ అధ్యక్షులు ఏపుగంటి సురేష్ ఆధ్వర్యంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు ఏపి యన్‌జిజిఓ యాస్ నూతన క్యాలెండర్, డైరీను వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఏపి యన్‌జిజిఓల పాత్ర కీలకం అని తెలిపారు. అదేవిధంగా తాలూకా యూనిట్‌కి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, సురేష్ నాయకత్వంలో నూతన కార్యవర్గం చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు యూనిట్ కార్యదర్శి నల్ల వెంకట రామారావు, యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# డిఎస్ స్వామికి ఏఎస్‌గా పదోన్నతి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలమూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న డిఎస్ స్వామికి ఏఎస్‌గా పదోన్నతి లభించింది. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న హెచ్సీలకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో స్వామికి ఏఎస్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్వామి గత కొద్దికాలంగా రావులపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఎసైగా పదోన్నతి పొందిన డిఎస్ స్వామిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆలమూరు ఎస్సై జి.నరేష్‌తో పాటు పలువురు సిబ్బంది అభినందించారు.



# నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్ యువతరానికి తెలుగుదేశం పార్టీకి ఆశాజ్యోతి నారా లోకేష్ తన పనితీరుతో ప్రధాని మోడీ ప్రశంసలు అందుకున్న యువ మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయుడు తరహాలో విజనరీ నాయకునిగా, ప్రజా నేతగా, ఉజ్వలమైన భవిష్యత్తుతో మరిన్ని ఉన్నత రాజకీయ శిఖరాలు అధిరోహిస్తారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా బోడిపాలెం వంతెన దగ్గర కనకదుర్గమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి వారి ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు, తదుపరి రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రావులపాలెం శ్రీకృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మొత్తం 41 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో సంక్షేమ పథకాల అమలు కోసం నారా లోకేష్ సూచించిన డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానాన్నే నేడు దేశమంతా అనుసరిస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అటువంటి విధానాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక ప్రత్యర్థుల నుంచి అనేక రకాల దుష్ప్రచారాలను, విమర్శలను ఎదుర్కొన్నారని, అయినా అమేయమైన ధైర్యంతో ముందుకు సాగి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. 2014- 19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖకే వన్నె తెచ్చేలా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, ఎల్‌డీ దీపాలు ఏర్పాటు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలతో జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించడం మనం చూసామన్నారు. 2019 తరువాత జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తూ, తెలుగుదేశం పార్టీని మనుగడ లేకుండా చేయాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తూ, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగించిన కాలంలో నారా లోకేష్ సాహసోపేతంగా వాటన్నిటిని ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలబడ్డారన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర చెయ్యకుండా వ్యాన్లు, మైకులు సీజ్ చేయడం, వాలంటీర్లను అరెస్టు చేయడం వంటి ఎన్నో దుర్మార్గాలు నాడు జగన్ చేసినా ధీటుగా ఎదుర్కొని, ప్రజల్లోకి వెళ్లారని, ఇదే సమయంలో చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేస్తే పాదయాత్రను తాత్కాలికంగా ఆపివేసి ఆయనకు,పార్టీకి అండగా నిలిచి మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పాదయాత్ర పూర్తి చేశారన్నారు. ఈ విధంగా ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని పట్టు వదలని విక్రమార్కుడిలా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 39 సంవత్సరాలు అయిందని, అటువంటి నియోజకవర్గంలో 2019లో నారా లోకేష్ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, అయినా పట్టు వదలకుండా ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలవాలని ఆ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ ఆ నియోజకవర్గాన్ని కంచుకోటలా మార్చుకుని 91వేల ఓట్లతో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో నారా లోకేష్ గెలిచారని కొనియాడారు. సాధారణంగా మంత్రిత్వ శాఖల్లో బరువు బాధ్యతలతో కూడుకున్న విద్యాశాఖను తీసుకోవడానికి ఎవరు ముందుకు రారని అయితే నారా లోకేష్ ఆ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారన్నారు. మెగా డీఎస్సీతో 16,500 మంది ఉపాధ్యాయులను నియమించారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మొదలైన పథకాలతో విద్యా వ్యవస్థను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రస్తుతం కూడా ఆయన దావోస్ పర్యటనలో ఉన్నారని గుర్తు చేశారు. గతంలో దావోస్ వెళ్దాము అంటే జనవరి నెలలో చలి ఎక్కువగా ఉంటుంది అని మానివేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఈ వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారన్నారు. పదహారు నెలల్లోనే రాష్ట్రానిక్ గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు తెచ్చిన ఘనత నారా లోకేష్ దన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రావులపాలెం,జొన్నాడ గౌతమీ నది ఇసుకలో నారా లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో శాండ్ ఆర్ట్ రూపొందించారు.



# కొత్తపేట మండలంలో రేపు విద్యుత్ నిలిపివేత



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఈ రోజు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అమలాపురం ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ ఈ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 24.01.2026 (శనివారం) కొత్తపేటలోని 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో నిర్వహించనున్న అత్యవసర మరామత్తు పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనివల్ల కొత్తపేట, వాడపాలెం, మందపల్లి, ఏనుగు మహల్, ఖండ్రిగ, అవిడి, కొత్తపాలెం, పలివెల, మరియు గంటి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అత్యవసర మరామత్తుల దృష్ట్యా విద్యుత్ వినియోగదారులు ఈ సమయాన్ని గమనించి, విద్యుత్ శాఖా సిబ్బందికి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రేపు రావులపాలెం మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల పనుల నిమిత్తం ఈ నెల 24వ తేదీ (శనివారం) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రావులపాలెం మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు తెలిపారు. విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్న నేపథ్యంలో వినియోగదారులు సహకరించాలని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు కోరారు.



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ
జిల్లా ఎడిషన్

శనివారం, 24 జనవరి 2026
www.viswamvoice.com





రాష్ట్ర అభివృద్ధి కోసం

# నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు లోకేష్

### తండ్రికి తగ్గ తనయుడు లోకేష్ బాబు : శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు నారా లోకేష్ బాబు గారిని, తండ్రికి తగ్గ తనయుడు లోకేష్ బాబు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్య ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గం నందు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేకు కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేశారు. అనంతరం నాయకులు చిక్కల రామచంద్రరావు, వనమాడి కొండబాబు చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్లాంక్స్ ను అందజేశారు. 41 వ డివిజన్ సానిటరీ వర్కర్స్ కు సానిటరీ యూనిఫార్మ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ లోకేష్ బాబు అతి చిన్న వయసులోనే రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడని, విద్యా వ్యవస్థలో అనేక మార్పులను తీసుకొచ్చి విద్యారంగాన్ని చక్కగా నడిపిస్తున్నారని, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా 15 వేల రూపాయలు అందించి మంచి ఫలితాలను తీసుకొస్తున్నారని, ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత 16 వేల టీచర్ పోస్టులు నియామకం చేసి ఒక చరిత్ర సృష్టించాడని, ఐటీ మంత్రిగా ప్రపంచ దేశాల పారిశ్రామికవేత్తలను ఆకట్టుకుని లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులుగా తీసుకురావడంలో లోకేష్ బాబు సఫలీకృతం అయ్యాడని రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగల శక్తి సామర్థ్యాలు ఉన్న లోకేష్ బాబు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నారా లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ, లోకేష్ బాబు ఎంతో కృషి చేసి విదేశాల నుండి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకువస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస్ బాబా, గ్రంధి నారాయణరావు, వనపర్తి బద్రి, బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, ఎస్ కే రహీమ్, గదుల సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, మైలపిల్లి విద్యాసాగర్, కోపనాతి నాగ కుమారి, తుమ్మల సునీత, ఒమ్మి బాలాజీ, తాజుద్దీన్, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, పంతాడి రాజు, ఏ వి డి మెంతారావు, గాది శివరామకృష్ణ, బలసాడి రంగారావు, బంగారు సత్యనారాయణ, మల్లాడి గంగాధరం, కోళ్ళ కుమారి, వడిసెల దాలమ్మ, పిర్ల లక్ష్మీ ప్రసన్న, నల్లూరి తులసి, ముత్యాల రాణి, మూగు చిన్ని, నేమాని సత్యనారాయణ, నులుకుర్తి మోహన్, సికోటి అప్పలకొండ, చోడిపిల్లి ప్రేమ్, మూగు రాజు, అంగాడి దుర్గారావు, బూడి ప్రకాష్, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, గుత్తుల రమణ, కోడూరు పెద్ద, రెడ్డనం సత్తిబాబు, బలరామ్, పొంగా బుజ్జి, గంజి గోపి, నల్లూరి శ్రీనివాస్, గుమ్మల్ల చిన్న, ఎరుపిల్లి సత్తిబాబు, బొల్లుజు ఉమా, తిరిది ఎల్లయ్యమ్మ, రాజేశ్వరి, లోవలక్ష్మి, జగదాంబ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన

# ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

### ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లోని కోర్టు హాల్ లో ఈనెల 25న 16వ "జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని" పురస్కరించుకొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, ఎన్నికల విభాగం డీటీ ఎం.జగన్నాథం, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతుకి విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులందరికీ తప్పని సరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలని వ్యవసాయ అధికారి పడాల గాంధీ రైతులకు సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండలం ఆరెంపూడి, శంఖవరం గ్రామాల్లో రైతులతో గురువారం రైతు సమావేశా లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి మాట్లాడారు. పట్టాదారులు అందరూ విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా కలిగి ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాయి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రామాణికంగా పరిగణిస్తూ ఉన్నందున, ఈ సంఖ్య నమోదు చేసుకున్న రైతులు మాత్రమే అర్హులు అవుతారని వివరించారు. ఆధార్ వలే ఈ గుర్తింపు సంఖ్య 14 అంకెలతో ఉంటుందని తెలిపారు. ఈ ఐడి నెంబర్లతోనే పి.ఎం. కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, మద్దతు ధరలు, వ్యవసాయ పరికరాల కొనుగోలు, వ్యవసాయ అనుబంధ రంగాల సేవలు వంటి వివిధ పథకాలను పొందవచ్చని వివరించారు. అనంతరం రైతులకు రైతుల యాప్, పంట నమోదు అవశ్యకత గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏ.ఈ.ఓ. శ్రీనివాస్, వ్యవసాయ సహాయకులు క్రాంతి, చిన్నారి, జగదీశ్, రజాక్ పాల్గొన్నారు.

# బ్యాంకులకు వరుసగా నాలుగు రోజుల పాటు సమ్మె పోటు..!




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూదే ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్?బీయూ) ప్రకటించాయి. దీంతో వచ్చే వారం బ్యాంకులకు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. బ్యాంకు ఉద్యోగులు మళ్లీ సమ్మె పిలుపు ఇచ్చారు. వరుసగా సెలవులు ఉండాలే సమ్మె ప్లాన్ చేశారు. 5 రోజుల పని దినాలు కల్పించాలనే డిమాండ్?తో జనవరి 27వ తేదీన సమ్మె చేయాలని నిర్ణయించారు. బ్యాంకు ఉద్యోగులు, అధికారులకు చెందిన 9 యూనియన్లకు ప్రాతినిధ్యం వహించే యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఈ మేరకు పిలుపు నిచ్చింది. జనవరి 27వ తేదీ మంగళవారం రోజు దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొంటారని తెలిపింది. ఒక వేళ యూఎఫ్‌బీయూ ఇచ్చిన పిలుపు ప్రకారం జనవరి 27వ తేదీన బ్యాంకు సిబ్బంది సమ్మె చేసినట్లయితే ఖాతాదారులకు వరుసగా 4 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉంటాయి. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు. నాలుగు రోజుల పాటు సాధారణంగా ప్రతి నెలా రెండు, నాలుగో శనివారం, అన్ని ఆదివారాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. అదే క్రమంలో జనవరి 24వ తేదీ నాలుగో శనివారం వస్తుంది. ఆ తర్వాత జనవరి 25వ తేదీన ఆదివారం, ఆ మరుసటి రోజు జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలవు ఉంటుంది. ఆ తర్వాత రోజు అంటే జనవరి 27నే సమ్మెకు యూఎఫ్‌బీయూ పిలుపునివ్వడం గమనార్హం. ప్రణాళిక ప్రకారం సమ్మె జరిగితే జనవరి 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు బ్యాంకులు మూత పడనున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో చాలా సమ్మె పిలుపులు గతంలో సమ్మెల సమయంలో చూసిన ప్రభావాన్ని చూపలేదు. ప్రధానంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఏటిఎంల వంటి ప్రత్యామ్నాయ డెలివరీ మార్గాల లభ్యత కారణంగా సమ్మె ప్రభావం బ్యాంక్ ఖాతాదారులపై కనిపించడం లేదు. అయితే, నేరుగా బ్యాంకుకు వెళ్లి పూర్తి చేయాల్సిన లావాదేవీలు ఏవైనా ఉంటే మాత్రం కచ్చితంగా ప్రభావం పడుతుంది. బ్యాంకు సెలవులు తెలుసుకోకుండా ఉంటే చివరి నిమిషంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వారానికి 5 రోజులే పని దినాలు ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉద్యోగుల పని గంటలు తగ్గిస్తే తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అంతరాయం లేకుండా అందిస్తామని, సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజుకు 40 నిమిషాలు అదనంగా పని చేస్తామని యూఎఫ్‌బీయూ ప్రకటించింది. ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, జీఐసీ మొదలైనవి వారంలో 5 రోజుల పని విధానం అనుసరిస్తున్నట్లు గుర్తు చేసింది. విదేశీ మారక ద్రవ్య మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజీలు సైతం శని, ఆది వారాలు మూసి ఉంటాయని, బ్యాంకులకు సైతం అదే తరహా పని దినాలు కల్పించాలని డిమాండ్ చేసింది.

## 'ప్రత్తిపాడు'లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ శ్రేణుల సమక్షంలో బర్త్ డే కేకును కట్ చేసి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్తుకు చెందిన రెండు ప్రాధమిక పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ లోకేష్ తన యువగళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకున్నారు అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే విధంగా భగవంతుడు ఆయనకు ఆశీస్సులు అందించాలని వెన్నా శివ ఆకాంక్షించారు. శంఖవరం మండలం నెల్లిపూడిలో కాకినాడ పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి బద్ది వెంకటరమణ, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బద్ది మణి సంయుక్త ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం శంఖవరంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ బద్ది రామకృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రం గర్వించదగిన నేత నారా లోకేష్

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు - క్షేత్రపాలక వేణుగోపాల ఆలయంలో ప్రత్యేక పూజలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రం గర్వించదగిన నేతగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు ప్రశంసించారు. నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గోదావరి గట్టున ఉన్న రుక్మిణ సత్యభామ సమేత క్షేత్రపాలక వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ భగవంతుడు నారా లోకేష్ కు ఆయురారోగ్యాలు, శక్తి సామర్థ్యాలు అందచేసి అండగా నిలవాలని ప్రార్థించామన్నారు. రాష్ట్రంలో గత పాలకులు చేసిన చీకటిని పాలద్రోలి కొత్త వెలుగులు నింపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరగని విధంగా పాదయాత్ర చేసి యువకుల హృదయాలను గెలుచుకుని తాను చేపట్టిన ఐటీ, విద్యాశాఖాల్లో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్లు మాటూరి రంగారావు, యిన్నమూరి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐకమత్యంతో ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని ఈ విషయంలో నారా లోకేష్ కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా, తండ్రిని మించిన తనయుడిగా రాణిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్ల రాష్ట్రానికి, దేశానికి మంచి పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, పేరు ప్రతిష్టలు తెస్తున్నాయని తెలిపారు. అనంతరం యజ్ఞ వృక్షాలకు, ఇతర వృక్షాలకు నీళ్లు పోసి వేద మంత్రాలు పఠించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నల్లం శ్రీను, బెజవాడ వెంకటస్వామి, కొమ్మా రమేష్, పిన్నింటి రవిశంకర్, మంచాల సునీల్, సానా దుర్గా ప్రసాద్, బడే పూర్ణ చంద్రరావు, మాకాని లక్ష్మణరావు, అర్లపల్లి శ్రీనివాస్, పెదిరెడ్డి శ్రీను, వెంట్రపాటి భాస్కర్, సత్తూరి సాయి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ విధిగా ధరించాలి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎస్పీ ఆఫీసు మీదుగా భానుగుడి, మెయిన్ రోడ్ బాలాజీ చెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హెల్మెట్ వాడకంపై అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించిన ద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందుతారని జిల్లా రోడ్డు సేఫ్టీ సభ్యురాలు బోడపాటి కాంతం అన్నారు. హెల్మెట్ వినియోగించాలని కాంతం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఏ శ్రీనివాసరావు, డిటిసి శేఖర్, ఆర్టీవో మురళీకృష్ణ, ఇన్స్పెక్టర్ సుమతి, ఇంకా రవ్వ దేవి, దేవారపు నాగమణి, మగ్రి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు సానా కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

### ఫ్యూచర్ లీడర్ నారా లోకేష్ అంటూ వినూత్న కార్యక్రమం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, యువనేత, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో నారా లోకేష్ సారథ్యంలో అమలవుతున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను43 సంవత్సరాలు 43 ఘనతలు అనే ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తు ప్రజలకు తెలియజేసారు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, కానిస్టేబుల్ నియామకాలు, ఏపీ స్టార్ట్ అప్ కార్యక్రమాలు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలను వివరించారు. తదుపరి సర్పవరం జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి తెలుగుదేశం భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ, యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, వివై దాసు, ఆనంద్ న్యూటన్, కామాడి దశరథ్, జంక్షన్ బాబ్జి, చీకట్ల వెంకటేష్, సంగాడి బంగార్రాజు, అంకమరెడ్డి రామానాయుడు, గింజాల శ్రీనివాస్, పాలిక సతీష్, తదితరులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ జ్యూట్ బ్యాగ్స్ మేలు

### స్వర్ణాంధ్ర తయారుచేసిన గుడ్డ సంచులను ఆవిష్కరణ - స్వర్ణాంధ్ర సంచుల పంపిణీ అభినందనీయం - అదనపు కమిషనర్ రామలింగేశ్వర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సేవా సంస్థ గత 28 సంవత్సరాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు గుడ్డ సంచులను పంపిణీ చేయడం అభినందనీయమని రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ పి.రామలింగేశ్వర్ అభినందించారు. శుక్రవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ కుటు శిక్షణా విద్యార్థినిలు తయారుచేసిన గుడ్డ సంచులను స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ కు ప్రత్యామ్నాయంగా గుట్ట సంచులను జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు. స్వచ్ఛందంగా గుడ్డ సంచలనం తయారుచేసి ప్రజలకు ఉచిత రీతిన అందించేందుకు ముందుకు వచ్చిన స్వర్ణాంధ్ర రాంబాబు సేవలను రామలింగేశ్వర ప్రశంసించారు. గుడ్డ సంచులను మెప్మా సమావేశంలో పాల్గొన్న సిబ్బందికి పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ కోసం స్వర్ణాంధ్ర 28 సంవత్సరాలుగా రాజమండ్రి కేంద్రంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి రామలక్ష్మి, స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ,విజయ్, ఎర్ని బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధికి నిరంతర శ్రామికుడు లోకేష్

## గన్ని కృష్ణ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు - బధిరులకు అల్పాహారం, దివ్యాంగురాలికి వీల్ చైర్ పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధికి ప్రతిక్షణం శ్రమిస్తూ ప్రపంచ దేశాలలో విస్తృతంగా పర్య టన జరిపి పెట్టుబడును ఆహ్వానిస్తూ ఆర్థికంగా రాష్ట్రాన్ని బలపరచడానికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. ఏపీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గన్ని కృష్ణ ఆధ్వర్యంలో శు క్రవారం ప్రియదర్శిని చెవిటి మూగ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో బధిరుల మధ్య పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం గన్ని కృష్ణ, పార్టీ నాయకులు బధిరులకు అల్పా హారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నారా లోకేష్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఒక పేద దివ్యాంగురాలకి గన్ని కృష్ణ వీల్ చైర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లా డుతూ తాత ముఖ్యమంత్రిగా పనిచేసిన, తండ్రి ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న ఏమాత్రం అహంకార ధోరణిని దరి చేరనివ్వకుండా కార్యకర్తలతో కలిసి పోతూ వారి సంక్షేమాన్ని ఒక కన్నుగా, రాష్ట్ర అభివృద్ధి మరొక కన్నుగా ప్రతి క్షణం పనిచేస్తున్న యువ నాయకుడు లోకేష్ అని కొనియాడారు. వైసీపీ హయంలో ఆర్థికంగా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తో పాటు నారా లోకేష్ కూడా ఎంతో కష్టపడుతున్నారని ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉండి ఏపీకి పెట్టుబడును ఆహ్వాని స్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్,పందిరి మహదేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మణేశ్వరరావు, పార్టీ నాయకులు నిమ్మలపూడి గోవింద్, కంటిపూడి శ్రీనివాస్, ఉప్పులూరి జానకిరామయ్య, పెనుగొండ రామకృష్ణ, మరుకుర్తి రవియాదవ్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ తంగెళ్ళ బాబీ, మాజీ కార్పొరేటర్లు జవ్వాది మురళీకృష్ణ సింహ నాగమణి,బొమ్మనమైన శ్రీనివాస్, నాయకులు సంసాని ప్రసాద్, జక్కంపూడి అర్జున్,విశ్వనాథరాజు, మళ్ళ వెంకటరాజు, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ ఎం శ్రీనివాస్ (కాపు), మరుకుర్తి రవియాదవ్, కొత్తల కిషోర్, కవులూరి వెంకట్రావు, వానపల్లి శ్రీనివాస్, కేవీ శ్రీనివాస్, రాజమంద్రపు బ్రదర్స్, సింహాద్రి కోటిలింగేశ్వర రావు, సింహాద్రి సతీష్,పేరూరి అంజి,యాదల వెంకట రత్నం, అప్పలరాజు, కంచిపాటి గోవింద్,ఎండి అహ్మదున్నీసా, కోరుకొండ చిరంజీవి, ఉమామహేశ్వరరావు, గోర్స అప్పల కొండ, రొక్కం సత్యనారా యణ,సింహాద్రి లోకేష్, బిజెపి ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

## రక్తదానానికి తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన లోకేష్ జన్మదిన వేడుకలకు రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, డాక్టర్ గోరంట్ల కిరణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మెగా రక్త దాతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి, బొడ్డు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, విద్యా సంస్కరణలు, యువతకు ఉపాధి కోసం లోకేష్ చేస్తున్న సేవలను కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరభిమానాలు పొందుతున్నారన్నారు. నేటి యువతకు ఆయన ఆశయాలు ఆదర్శం కావాలని, లోకేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, డాక్టర్ గోరంట్ల కిరణ్, తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు, దూది కాంతారావు, రొంగల శ్రీనివాస్, తెలగంశెట్టి శ్రీనివాస్, నూనె వెంకన్న,మార్ని రాము, సూదినా గంగాధర్, మార్ని బుజ్జి, పీతా శ్రీను, కోర్పు నరేంద్ర, విజెఎస్ ఫార్మసీ విద్యార్థులు,పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ్ రాజమండ్రి నినాదంతో ముందరకు వెళ్లేలా ఆలోచన

## గోరక్షణపేట రహదారి అధ్వాన్న స్థితి - వెంటనే పూర్తి చేయాలని మార్గాని భరత్ ఆధ్వర్యంలో నిరసన
## జొన్నాడ విల్సన్ ఆధ్వర్యంలో 14వ వార్డు పర్యటన విజయవంతం - వార్డ్ నాయకులు, మహిళలు, కార్యకర్తలతో ముఖాముఖి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నేతృత్వంలో రాజమండ్రి సిటీ,స్థానిక 14వ వార్డ్ పర్యటన, గోరక్షణపేట వద్ద అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. గత 18 నెలలుగా గోరక్షణపేట వద్ద గల రహదారి అధ్వాన్నస్థితిలో ఉండి అటు ప్రయాణించే వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సిటీ పార్టీ శ్రేణులు, వార్డు నాయకులతో గోరక్షణ పేట వద్ద రహదారి పరిస్థితి చూసి తక్షణమే రహదారి పనులు పూర్తి చేయాలని కోరారు,రహదారి నిర్మాణం త్వరలో పూర్తి చేయాలని స్థానిక ప్రజలతో ఫ్లెక్సీ మీద సంతకాల సేకరణ భరత్ రామ్ చేపట్టారు. భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో యంత్రాంగం కూడా ప్రజల కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదని దానికి నిలువెత్తు నిదర్శనం ఈ రోడ్ స్థితి, త్వరితగతిన ఈ రహదారి పనులు పూర్తి చేయని పక్షంలో పార్టీ సభ్యులతో మరియు ప్రజలతో దీక్షకు పూనుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో సిటీ ప్రజల సమస్యలు మరి ఇబ్బందులు మీద సేవ్ రాజమండ్రి అన్న నినాదంతో ముందుకు వెళ్తామని, ప్రజా వ్యతిరేక కార్యక్రమంలో జగనన్న పార్టీ తరపున నేను నా పార్టీ శ్రేణులు ఎప్పుడూ ప్రజలకు అనునిత్యం తోడుగా ఉంటామని తెలిపారు.

**14వ వార్డు పర్యటనలో భరత్ రామ్**

అనంతరం వార్డు పర్యటనలో భాగంగా సేవ్ రాజమండ్రి నినాదంతో ముందరకు వెళ్లేలా ఆలోచన చేపట్టిన ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు వైఎస్ఆర్‌సీపీ నాయకులు జొన్నాడ విల్సన్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో ముఖా ముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. భరత్ రామ్ ప్రజలను,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరాలని, వార్డులో ఎటువంటి సమస్య ఉన్న విల్సన్ ద్వారా నాకు తెలియపర్చాలని అన్నారు. వార్డు మహిళలు యువత భరత్ తో మమేకమయ్యారు. ఈ సందర్భంగా భరత్ రామ్ వార్డు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జొన్నాడ విల్సన్ వారి మిత్ర బృందాన్నీ, యువత, పెద్దలు, ప్రత్యేకంగా అభినందించారు.

# నగరంలో ఆలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాజా థియేటర్ వద్ద వున్న బి.ఈ.ఎమ్ ఎయిడెడ్ పాఠసాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వారికీ సంబందించిన స్టడీ మెటీరియల్ బుక్స్‌ను 40 మంది విద్యార్థులకు ఆలయన్స్ రాజమండ్రి సిటీ క్లబ్ అందచేసింది స్టూడెంట్స్ అండ్ టీచర్స్ యూనియన్(ఎస్‌టియూ) రూపొందించిన ఈ పుస్తకం కచ్చితంగా నూటికి నూరు శాతం విద్యార్థులకు బాగా ఉపయోగపడే విదంగా ఉంటుంది అని చెప్పడం విద్యార్థులు ఉత్తీర్ణతకు ఖచ్చితంగా సహాయ పడుతుంది అనే ఉద్దేశ్యంతో విద్యార్థులు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసే ఉపాధ్యాయులకు ఆలయన్స్ క్లబ్ తన వంతు సహాయనికి విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందడుగు వేసింది. సిటీ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సలహాదారులు చెక్క త్రినాధ్ మరియు సెక్రటరీ, ట్రెజరర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజలపై భారంగా మారిన

# ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి

## కన్స్యూమర్స్ రైట్స్ ఎవేర్నెస్ సెల్ జనరల్ సెక్రెటరీ ధర్నాలకోట




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలకు పెనుబారంగా మారిన ట్రూ అప్ చార్జీలను తక్ష ణం ప్రభుత్వం రద్దు చేయా లని కన్స్యూమర్స్ రైట్స్ ఎవేర్నెస్ సెల్ జనరల్ సెక్రటరీ ధర్నాలకోట వెంక టేశ్వరరావు కోరారు. శుక్రవారం రాజమహేంద్ర వరం, కుమారి థియేటర్ వద్ద గల ఎలక్ట్రికల్ ఎస్.ఈ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీ ఈపీడీసీఎల్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరములు, రిటైల్ ధరలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధి, న్యాయవాది ధర్నాలకోట వెంకటేశ్వర రావు హాజరయ్యారు. ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలను పెంచవద్దని, ప్రధానంగా ప్రస్తుతం విద్యుత్ బిల్లులో ట్రూ అప్ చార్జీల పేరుతో కొంత బిల్లు వసూలు చేస్తున్నారని, దీనివలన అన్ని వర్గాల ప్రజలు పైన తీవ్ర భారం పడుతుందన్నారు. ప్రభుత్వం తక్షణం ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఖండవల్లి లక్ష్మి సారథ్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

## మంత్రి నారా లోకేష్ మరింత ఉన్నతికి ఎదగాలి - నామవరం మానవీయ సంస్థలో పేదలకు భోజన సమర్పణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర తెలంగాణ మహిళా చైర్మన్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నామవరం లోని మానవీయ ఐక్య సేవ అసోసియేషన్ వృద్ధుల ఆశ్రమంలో పేదలకు భోజనాలు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ,మంత్రి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు అందజేస్తున్నామ న్నారు. ఇప్పటికే మంత్రిగా ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు చేస్తున్న మంత్రి లోకేష్ యువతకు మంచి భరోసా ఇచ్చే నాయకుడుగా ఎదగాలని లక్ష్మి ఆకాంక్షించారు. మంత్రి లోకేష్‌కి ఇంకా ఉన్నతికి ఎదగాలని ఆశ్రమంలో ఉన్నవారంతా ప్రార్థించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు చాపల సత్యవతి,కిల్లాడి బేబీ,కామరెడ్డి నాగు, నిఖిల్ అఖిల్, సంస్థ నిర్వాహకులు తానేటి శ్రీనివాస్,ఖండవల్లి యువసేన మిత్రులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మట్టాడి వెంకటరమణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మట్టాడి వెంకటరమణ నియమితుల య్యారు. ఈ సందర్భంగా మట్టాడి వెంకట రమణ మాట్లాడుతూ రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి కి, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్ కు,రాష్ట్ర మంత్రి మధుకర్ నూకాలాకు,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ కు,ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రోంగాల గోపి శ్రీనివాస్ కు, రాష్ట్ర బిజెపి కార్యదర్శి బొమ్ముల దత్తుకి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యకురాలు రేలంగి శ్రీదేవికి,సీనియర్ బిజెపి నాయకులు ఎ.పి.ఆర్ చౌదరికి,బీజేపీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరికి, రాష్ట్ర అధికారులకు, జిల్లా అధికారులకు, బిజెపి కార్యకర్తలకు, శ్రేయోభిలాషు లందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

### పీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

# నేతాజీకి ఘన నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా పీస్ ఫర్ పీపుల్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణపేట బోస్ బొమ్మ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. సంస్థ అధ్యక్షులు డాక్టర్ లంక సత్యనారాయణ తదితరులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లంక మాట్లాడుతూ చిన్నతనంలో చదువుకునే వయసు నుంచి కూడా సేవ దృక్పథంతో ఉండేవాడన్నారు. మన భారత దేశ విముక్తి కోసం బ్రిటిష్ ముష్కరులపై పోరాడేందుకు హింద్ ఫౌజ్ అనే సంస్థను స్థాపించి వాళ్ల మీద తిరుగుబాటు నిర్వహించాడని కొనియాడారు. బ్రిటిష్ వాళ్ళు వెళ్ళిపోయేటప్పుడు కూడా మేము అప్పజెప్పింది బోసుకి భయపడే అన్నారని గుర్తు చేసారు. సాధించిన స్వాతంత్ర్యాన్ని, ప్రభుత్వాన్ని అపహాస్యం చేసే పరిస్థితులు నేడు నెలకొన్నాయని, ఆరు నెలల పసిపిల్ల దగ్గరనుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు రక్షణ లేని పరిస్థితి, భారతదేశం లోఉందంటే మనకి ఎంత సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. దేశ నాయకులు సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం బోస్ లాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరి కొంతమంది యువత తప్పుదారిలో నడుస్తూ మాదక ద్రవ్యాల బారిన పడి ఘోరాలు నేరాలు పాల్పడుతూ నిర్వీర్యం అవుతున్నారు. బెట్టింగులు వల్ల ఆత్మహత్య చేసుకున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. మరి ఇటువంటి వారిని రక్షించడానికి ప్రభుత్వం ఒకటే కాకుండా యువకుల తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. సంస్థ కార్యదర్శి దేవత సుధాకర్, ఉపాధ్యక్షులు గువ్వల వెంకటేశ్వరరావు, చల్లగాలి రామరాజు, జాయింట్ సెక్రటరీలు దక్కుతోంది వీరు భద్రరావు, గుదే వెంకటేశ్వరరావు, కింతాడ రమేష్ బాబు, కోశాధికారి సిరికి నాయుడు, నరవ గోపాలకృష్ణ, ఎస్. శేషుబాబు, కె.యల్.ఎన్.రెడ్డి, వై.కె.ఎల్, గౌరీష్ బాబు, బెవర సత్యనారాయణ, జమ్ము కేశవ్ రావు, దీపక్ రాజ్, నేతాజీ ఫ్రెండ్స్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు. అందరికీ స్వీట్స్ పంపిణీ జరిగింది.

### ఆదిత్య డిగ్రీ కళాశాలలో

# రహదారి భద్రతపై అవగాహన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 37వరహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మోటార్ వాహన పరిశీలకులు సి హెచ్. సంపత్ కుమార్,బి. ఉమా మహేశ్వరరావు, హెచ్. ప్రణీత్ కుమార్, ఎం. రవికుమార్ వారి బృందం కలిసి ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఒక అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం,యువ రెడ్ క్రాస్ వాలంటీర్లకు ప్రసంగం, సమూహ చర్చ, ప్రశ్నోత్తర పోటీలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్. ఫణికుమార్, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డా. జివిఎస్ నాగేశ్వరరావు, వృత్తి మార్గదర్శకుడు డా. సోను ప్రసాద్ వారి మార్గదర్శకత్వంలో విజయవంతంగా జరిగింది. సి హెచ్. సంపత్ కుమార్ మరియు వారి బృందం వాలంటీర్లు అడిగిన ప్రతి సందేహానికి స్పష్టమైన వివరణలు ఇచ్చి, ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగకరంగా నిర్వహించారు.


# విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం చిన కొండెపూడి గవర్నమెంట్ హై స్కూల్ నందు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డి.ఎస్.పి వై.శ్రీకాంత్ కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.వి. వి.ఎస్.మూర్తి ఆధ్వర్యంలో సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ విద్యార్థులకు డ్రగ్స్ మరియు సైబర్ నేరాలపై అదేవిధంగా పి ఓ సిఎస్ ఓ చట్టం పైన రోడ్డు భద్రత భీమాలపైన అవగాహన కల్పించారు.విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉండి ఉపాధ్యా యులు చూపిన మార్గంలో చదువుకుంటూ ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఇటువంటి చెడు అలవాట్లకు,మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో చిన్న కొండేపూడి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర బోధన సిబ్బంది, నార్త్ జోన్ ఈ. జి.ఏ.ఎల్.ఈ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య శాస్త్రంలో అద్భుతం..

## నాల్గవ దశ క్యాన్సర్ రోగికి పునర్జన్మ.. ఎయిమ్స్ డాక్టర్స్ ఘనత..!




ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు మరోసారి వైద్య శాస్త్రంలో ఒక పెద్ద పురోగతిని సాధించారు. 4వ దశ పెద్దప్రేగు క్యాన్సర్‌తో బాధపడుతున్న తీవ్ర అనారోగ్య రోగికి శస్త్రచికిత్స చేశారు. వైద్యులు రోగి ఉదరం నుండి దాదాపు 20 కిలోగ్రాముల బరువున్న కణితిని తొలగించారు. శస్త్రచికిత్స తర్వాత రోగి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉంది. ఆమె కోలుకుంటోందని వైద్యులు తెలిపారు. ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు మరోసారి వైద్య శాస్త్రంలో ఒక పెద్ద పురోగతిని సాధించారు. 4వ దశ పెద్దప్రేగు క్యాన్సర్‌తో బాధపడుతున్న తీవ్ర అనారోగ్య రోగికి శస్త్రచికిత్స చేశారు. వైద్యులు రోగి ఉదరం నుండి దాదాపు 20 కిలోగ్రాముల బరువున్న కణితిని తొలగించారు. శస్త్రచికిత్స తర్వాత రోగి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉంది. ఆమె కోలుకుంటోందని వైద్యులు తెలిపారు. ఈ కేసులో విశేషం ఏమిటంటే, క్యాన్సర్ ఈ దశలో శస్త్రచికిత్స కష్టం. రోగి శరీరం వ్యాధి కారణంగా తీవ్రంగా బలహీనపడింది. అయినప్పటికీ, 4వ దశలో ఉన్న రోగికి ఇంత పెద్ద కణితికి శస్త్రచికిత్స చేశారు. ఎయిమ్స్ వైద్యులు రోగికి విజయవంతంగా ఆపరేషన్ చేశారు. ఆమె ఇప్పుడు కోలుకుంటోంది. ఆమె చికిత్సకు బాగా స్పందిస్తోందని వైద్యులు వెల్లడించారు. ఎయిమ్స్ లోని సర్జికల్ ఆంకాలజీ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ వీణ రే, రోగికి పెద్దప్రేగు క్యాన్సర్ ఉందని గుర్తించారు. ఈ క్యాన్సర్ వల్ల ఉదరంలో 20 కిలోగ్రాముల కణితి ఏర్పడిందని, ఇది ఇంతర ప్రాంతాలకు వ్యాపించి చుట్టుపక్కల అవయవాలను దెబ్బతీస్తోందని వివరించారు. దీనివల్ల రోగికి ఇబ్బందులు ఎదురయ్యాయి. శస్త్రచికిత్స ద్వారా ఇన్ఫెక్షన్ నుండి రక్త నష్టం వరకు ప్రమాదాలు ఎదురవుతున్నందున కణితిని తొలగించడం ఒక ముఖ్యమైన సవాలు. అయితే, ఎటువంటి సమస్యలు లేకుండా దానిని తొలగించారు. శస్త్రచికిత్స రెండు దశల్లో జరిగింది. అనేక మంది నిపుణులైన వైద్యుల బృందం ఇందులో పాల్గొన్నట్లు డాక్టర్ రే తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌కు చెందిన 43 ఏళ్ల మున్మున్ ఢిల్లీలోని ఎయిమ్స్‌కు చేరుకున్నారని డాక్టర్ రే పేర్కొన్నారు. ఆమె చాలా కాలంగా అసాధారణ వాపు, పొత్తికడుపులో బరువుగా ఉందని ఫిర్యాదు చేస్తోంది. పూర్తి వైద్య పరీక్షల తర్వాత, వైద్యులు ఆమెకు పెద్దప్రేగు క్యాన్సర్ ఉందని కనుగొన్నారు. ఇది కటి ప్రాంతానికి, ఉదరం అంతటా వ్యాపించింది. పరీక్షలో వ్యాధి 4వ దశకు చేరుకుందని తేలింది. ఈ దశలో చికిత్స ప్రారంభించడం జరిగింది. ఆమెకు ప్రారంభంలో ఆరు సెషన్ల కీమోథెరపీ ఇచ్చారు. ప్రతిస్పందనను అంచనా వేయడానికి పిఇటి-సిటిని నిర్వహించారు. స్కాన్‌లు మెరుగుపడ్డాయి. శస్త్రచికిత్స చేయాలని వైద్యులు నిర్ణయించారు. వైద్యులు అవయవాల విచ్ఛేదనం చేసి శరీరం నుండి మొత్తం 19.9 కిలోల కణితిని తొలగించారు. శరీరంలోని అన్ని భాగాల నుండి తొలగించారు. ఇంత పెద్ద క్యాన్సర్ కణితిని పూర్తిగా తొలగించడంలో శస్త్రచికిత్స విజయవంతమైంది. అయినప్పటికీ, కొన్ని క్యాన్సర్ కణాలు అలాగే ఉంటాయనే భయం ఇంకా ఉంది. అందువల్ల, రోగికి హెచ్ఐపిసి (హైపర్థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కెమోథెరపీ) ఇస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ టెక్నిక్‌లో, వేడిచేసిన కీమోథెరపీ ఔషధాన్ని నేరుగా ఉదరంలోకి ఇస్తారు. ఇది అధునాతన క్యాన్సర్‌లో మెరుగైన ఫలితాలను ఇస్తుంది. ఈ చికిత్స ఈ రోగిలో కూడా మంచి ఫలితాలను చూపించింది. ఆమె నాల్గవ దశలో ఉన్నప్పటికీ క్యాన్సర్ నుండి కోలుకుంటోంది.

**దశ 4 క్యాన్సర్ అంటే ఏమిటి?**

క్యాన్సర్ ఒక అవయవం నుండి మరొక అవయవానికి వ్యాపించినప్పుడు, దానిని మెటాస్టాటిక్ లేదా స్టేజ్ 4 క్యాన్సర్ అంటారు. ఈ దశలో, కణితి చాలా పెద్దదిగా మారుతుంది. శరీరాన్ని బలహీన పరుస్తుంది. రోగి బతికే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అయితే, ఎయిమ్స్‌లో ఈ చికిత్సతో, రోగి శస్త్రచికిత్స చేయించుకున్నారు. సులభంగా కోలుకుంటున్నారు. ఇది వైద్య శాస్త్రంలో ఒక అద్భుత ఘట్టంగా ఎయిమ్స్ వైద్యులు అభివర్ణిస్తున్నారు.

# లోకల్ టు గ్లోబల్..

## రిపబ్లిక్ డే వేడుకల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా బిహార్ మఖానా..




భారత గణతంత్ర వేడుకలకు వేదికైన 'కర్తవ్య పథ్' ఈ ఏడాది ఒక ప్రత్యేకమైన వ్యవసాయ అద్భుతాన్ని సాక్షాత్కరించబోతోంది. బీహార్ రాష్ట్రానికి గర్వకారణమైన, ప్రపంచవ్యాప్తంగా 'సూపర్‌ఫుడ్'గా గుర్తింపు పొందిన 'మఖానా' ఈసారి గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. బీహార్ ప్రభుత్వం ఈ ఏడాది తన అధికారిక శకటం కోసం 'మఖానా'ను థీమ్‌గా ఎంచుకుంది. స్థానిక మార్కెట్ల నుండి అంతర్జాతీయ స్థాయికి ఈ ఫాక్స్ నట్స్ ఎలా ఎదిగాయో ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం. పోషకాల గనిగా పేరుగాంచిన మఖానా సాగులో భారతదేశంలోనే బీహార్ అగ్రస్థానంలో ఉంది. దేశం మొత్తం ఉత్పత్తిలో సుమారు 90 శాతం వాటా బీహార్‌దే కావడం విశేషం. మిథిలాంచల్‌లోని చెరువుల నుండి మఖానాను సేకరించడం, దానిని ప్రాసెస్ చేయడం, వేయించడం ప్యాకేజింగ్ చేయడం వరకు సాగే పూర్తి ప్రస్థానాన్ని ఈ శకటం కళ్లకు కట్టినట్లు చూపనుంది. ముఖ్యంగా ఈ సాగులో మహిళల భాగస్వామ్యం, స్థానిక కార్మికుల శ్రమ స్వదేశీ పరిజ్ఞానాన్ని హైలైట్ చేస్తూ ఈ ప్రదర్శన సాగనుంది.

'వన్ ఇండియా -బెస్ట్ ఇండియా' సందేశం:

ఈ ఏడాది పరేడ్‌లో మొత్తం 30 శకటాలు ప్రదర్శన ఇవ్వనున్నాయి. వీటిలో 17 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవి కాగా, 13 కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందినవి. 'ఒక భారతం - శ్రేష్ఠ భారతం' స్ఫూర్తితో బీహార్ తన సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపును తెచ్చే ప్రయత్నం చేస్తోంది. సంప్రదాయం, హార్డ్ వర్క్ ఆవిష్కరణలు కలిస్తే స్థానిక జీవనోపాధి ఎలా అంతర్జాతీయ స్థాయికి చేరుతుందో ఈ శకటం సందేశం ఇస్తుంది.

పరేడ్ విశేషాలు:

ఆత్మనిర్భర్ భారత్: ఈసారి పరేడ్ థీమ్ 'ఆత్మనిర్భరత' 'వందే మాతరం' మంత్రంపై ఆధారపడి ఉంటుంది.

కళాకారుల సందడి: సుమారు 2,500 మంది సాంస్కృతిక కళాకారులు కర్తవ్య పథ్‌పై తమ ప్రదర్శనలతో అలరించనున్నారు.

ప్రత్యేక అతిథులు: ఈ వేడుకలకు కర్తవ్య భవన్ నిర్మాణ కార్మికులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించడం విశేషం.

ఐఏఎఫ్ ప్రదర్శన: ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అనుభవజ్ఞులైన యోధుల శకటం కూడా ఈసారి పరేడ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# ఎయిర్‌పోర్ట్‌లో జెన్జీస్ కోసం స్పెషల్ గేట్.. ఇక ఫ్లైట్ లేటైనా నోటెన్షన్..

బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. కేవలం ప్రయాణానికే పరిమితం కాకుండా, యువతను ఆకట్టుకునేలా సరికొత్త గేట్-జెడ్ జోన్‌ను ప్రవేశపెట్టింది. టెక్నాలజీ, వినోదం కలగలిసిన ఈ జోన్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇంతకూ గేట్-జెడ్ అంటే ఏమిటి.. దాని ప్రత్యేక ఏంటో చూద్దాం పదండి. విమానాశ్రయానికి వెళ్లినప్పుడు చెకింగ్ పూర్తయ్యాక విమానం ఎక్కే వరకు గంటల తరబడి వేచి ఉండటం అందరికీ కాస్త విసుగు కలిగించే విషయమే. కానీ, బెంగళూరు ఎయిర్‌పోర్ట్ వెళ్లే ప్రయాణికులకు ఇకపై ఆ సమస్య ఉండదు. ఎందుకంటే బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులను ఆకర్షించేందుకు, ముఖ్యంగా జెన్-జీ యువత ఆకట్టుకునేందుకు వారి అభిరుచులకు అనుగుణంగా టెర్మినల్-2లో సరికొత్త హంగులతో గేట్-జెడ్ ను సిద్ధం చేశారు. ఇది సాధారణ వెయిటింగ్ ఏరియాలకు భిన్నంగా ఉంటుంది. ప్రయాణికులు తమ బోర్డింగ్ సమయం వరకు ఇక్కడ ఫుల్ ఎంజాయ్



చేయవచ్చు. ఇందులో ప్రధాన ఆకర్షణలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**ఏంటి ఈ 'గేట్-జెడ్' ప్రత్యేకత?**

గేమింగ్ జోన్‌లో అత్యాధునిక వీడియో గేమ్స్, ప్లే స్టేషన్లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. గేమర్స్ తమ ఫేవరెట్ గేమ్స్ ఆడుతూ కాలక్షేపం చేయవచ్చు. హై-స్పీడ్ వైఫై, వర్క్ స్టేషన్స్ లో వర్క్ ఫ్రమ్ హోమ్ చేసేవారు లేదా అర్జెంట్ మీటింగ్స్ ఉన్నవారి కోసం ప్రత్యేక సైలెంట్ జోన్లు, ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఫోటోజెనిక్ స్పాట్స్ లో సోషల్ మీడియాలో రీల్స్, ఫోటోలు పెట్టేవారి కోసం ప్రత్యేకంగా ఇన్?స్టాగ్రామబుల్ బ్యాక్?గ్రౌండ్స్?ను డిజైన్ చేశారు. పాతకాలం నాటి కుర్చీలు కాకుండా, రిలాక్స్ అవ్వడానికి అనువైన బీన్ బ్యాగ్స్, డిజైనర్ సోఫాలు ఉన్నాయి.

**జెన్-జీ కోసమే ప్రత్యేకంగా..**

ప్రస్తుత కాలంలో యువత టెక్నాలజీకి, క్రియేటివిటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే వారి లైఫ్ స్టైల్‌కు తగ్గట్టుగా మ్యూజిక్, ఆర్ట్, టెక్నాలజీల సమ్మేళనంగా ఈ జోన్‌ను తీర్చిదిద్దారు. కేవలం విమానం కోసం ఎదురుచూడటం మాత్రమే కాకుండా ఈ సమయాన్ని ఒక అనుభవంగా మార్చడమే ఈ గేట్-జెడ్ ముఖ్య ఉద్దేశ్యం. ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడంలో బెంగళూరు ఎయిర్‌పోర్ట్ ఎప్పుడూ ముందుంటుందని. గేట్-జెడ్ ద్వారా యువ ప్రయాణికులకు ఒక సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నామని ఎయిర్‌పోర్ట్ వర్గాలు వెల్లడించాయి. మీరు కూడా త్వరలో బెంగళూరు నుంచి జర్నీ ప్లాన్ చేస్తుంటే, టెర్మినల్-2లోని ఈ గేట్-జెడ్‌ను ఓసారి విజిట్ చేయండి.

### తమిళనాడు స్వేచ్ఛ, మార్పును

# కోరుకుంటోంది..


## డీఎంకేకు కౌంట్‌డౌన్ ప్రారంభం : ప్రధాని మోదీ



తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయాలు ఉపందుకున్నాయి. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచాయి. ఈ క్రమంలోనే మధురాంతకంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈసందర్భంగా డీఎంకే పార్టీని లక్ష్యంగా చేసుకుని తీవ్రంగా విమర్శించారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయాలు ఉపందుకున్నాయి. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచాయి. ఈ క్రమంలోనే మధురాంతకంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈసందర్భంగా డీఎంకే పార్టీని లక్ష్యంగా చేసుకుని తీవ్రంగా విమర్శించారు. డీఎంకే దుష్పరిపాలన నుండి రాష్ట్రం స్వేచ్ఛ, మార్పును కోరుకుంటుందని ప్రధాని మోదీ అన్నారు. తమిళనాడును అభివృద్ధి చెందిన, సురక్షితమైన, అవినీతి రహితంగా మార్చాలని ప్రధాని పిలుపునిచ్చారు. తమిళనాడు పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. మధురాంతకంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. "తమిళనాడు ఇప్పుడు మార్పు కోరుకుంటోంది. డీఎంకే దుష్పరిపాలనను తమిళనాడు వదిలించుకోవాలని కోరుకుంటోంది. మనం రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన, సురక్షితమైన, అవినీతి రహిత రాష్ట్రంగా మార్చాలి. డీఎంకే ప్రభుత్వం నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది" అని అన్నారు. "మీరు డీఎంకేకు రెండుసార్లు మెజారిటీ ఇచ్చారు. కానీ వారు రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. డీఎంకే అనేక వాగ్దానాలు చేసింది కానీ ఏమీ నెరవేర్చలేకపోయింది. ప్రజలు ఇప్పుడు డీఎంకే ప్రభుత్వాన్ని సీఎంసీ ప్రభుత్వం అని పిలుస్తున్నారు. దీని అర్థం అవినీతి, మాఫియా, నేరాలను ప్రోత్సహించే ప్రభుత్వం. డీఎంకే - సీఎంసీ రెండింటినీ గద్దె దించాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారు. ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం" అని ప్రధాని మోదీ అన్నారు. 'తమిళనాడులో ప్రజాస్వామ్యంతో సంబంధం లేని ప్రభుత్వం ఉంది. ఈ ప్రభుత్వం కేవలం ఒకే కుటుంబం కబంధ హస్తాల్లో నిమగ్నమై ఉంది. ఎవరైనా డీఎంకేలో ముందుకు సాగాలనుకుంటే, వారికి మూడు లేదా నాలుగు మార్గాలు ఉన్నాయి: బంధుప్రీతి, అవినీతి, నేరం. వీటి నుండి ప్రయోజనం పొందిన వారు మాత్రమే డీఎంకేలో ముందుకు సాగుతున్నారు. ఇది మొత్తం రాష్ట్రానికి హాని కలిగిస్తోంది. రాష్ట్రంలోని ప్రతి బిడ్డకు ఎక్కడ, ఎంత అవినీతి జరుగుతుందో, ఎవరి జేబుల్లోకి ఆదాయం పోతుందో తెలుసు" అని ప్రధానమంత్రి అన్నారు. "ఇది దేశ నాగరికతను సుసంపన్నం చేసిన భూమి. ఈ రాష్ట్రం ప్రతి రంగంలోనూ దేశానికి కీర్తిని తెచ్చిపెట్టింది. నేడు, భారతదేశం అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నందున, మనం రాష్ట్రాన్ని డీఎంకే సంకెళ్ల నుండి విడిపించాలి. రాష్ట్రం దాని నుండి ఎంత త్వరగా విముక్తి పొందితే, భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు. "గత 11 సంవత్సరాలుగా, ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి అపూర్వమైన కృషి చేసింది. గత ప్రభుత్వ హయాంలో, రాష్ట్రానికి చాలా తక్కువ నిధులు వచ్చాయి. గత 11 సంవత్సరాలలో, ఎన్డీఏ ప్రభుత్వం రూ. 3 లక్షల కోట్లు అందించింది, ఇది మునుపటి ప్రభుత్వం కంటే మూడు రెట్లు ఎక్కువ. తమిళనాడు ప్రజల సంక్షేమం కోసం గణనీయమైన మొత్తాన్ని కేటాయించారు" అని ప్రధానమంత్రి మోదీ తెలిపారు.

# నిరుద్యోగులకు అలర్ట్..

## 28,740 తపాలా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చేస్తుంది




తపాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో 2026 సంవత్సరానికి గానూ మొత్తం 28,740 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు ఇండియా పోస్టు ఏర్పాట్లు చేస్తుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. అందిన సమాచారం.. కేంద్ర తపాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో 2026 సంవత్సరానికి గానూ మొత్తం 28,740 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు ఇండియా పోస్టు ఏర్పాట్లు చేస్తుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. అందిన సమాచారం మేరకు జనవరి నెల ఆఖరి తేదీలోపు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ పోస్టులకు పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కాబట్టి పదో తరగతి పాసైన వారు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే సంబంధిత జిల్లా, మండలాల్లో ఉద్యోగాలు కేటాయిస్తారు. ఈ నోటిఫికేషన్ కింద బ్రాంచ్‌పోస్టు మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ పోస్టులను భర్తీ చేయనుంది. ఇతర వివరాలకు ఇండియా పోస్టు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

అంబేడ్కర్ వర్సిటీ పాత విద్యార్థులకు రీ అడ్మిషన్ షురూ.. పూర్తి వివరాలివే

తెలంగాణలోని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పాత విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కోర్సు పూర్తి చేసుకోవడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నామని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ వై.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. 1986 నుంచి 2013 వరకు విద్యాసంవత్సరాల్లో అడ్మిషన్లు పొందిన బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు స్పెషల్ రీఅడ్మిషన్ పొందడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ విద్యార్థి సేవల విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలకు కాల్ సెంటర్ 18005990101 లేదా హెల్ప్ డెస్క్ 040-23680222 నంబర్లను ఫోన్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

బిజినెస్ వాయిస్

జియో నుంచి అద్భుతమైన ప్లాన్..

# కేవలం 79 రూపాయలకే..!




రిలయన్స్ జియో నుంచి రకరకాల ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. తక్కువ ధరల్లో అద్భుతమైన ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. వినియోగదారులను మరింతగా ఆకర్షించేందుకు జియో సరికొత్త ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఇప్పుడు కేవలం రూ.79 ప్లాన్‌ను తీసుకువచ్చింది. కంపెనీ మూడు సబ్‌స్క్రిప్షన్ స్థాయిలకు నెలవారీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది.. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఒటిటి ప్లాట్‌ఫామ్ అయిన జియో హాట్‌స్టార్ తన నెలవారీ ప్లాన్‌లను ప్రకటించింది. ఇప్పటివరకు, కంపెనీ త్రైమాసిక, వార్షిక ప్లాన్‌లను అందిస్తోంది.కంపెనీ మూడు సబ్‌స్క్రిప్షన్ స్థాయిలకు నెలవారీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. దీని అర్థం వినియోగదారులు ఇప్పుడు నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్లాన్‌లకు యాక్సెస్ పొందుతారు. కొత్త వినియోగదారులకు మరింత సౌలభ్యాన్ని అందిస్తుందని జియోహాట్?స్టార్ తెలిపింది. త్రైమాసిక, వార్షిక ప్లాన్‌లతో పాటు, వినియోగదారులు నెలవారీ ఎంపికను కూడా పొందుతారు. జియో హాట్‌స్టార్ లక్షలాది సార్లు డౌన్‌లోడ్ అయ్యింది. కొత్త మార్పుల తర్వాత కంపెనీ ప్లాన్‌లు రూ.79 నుండి ప్రారంభమవుతాయి. ఈ ధర ఒక నెల జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్‌ను అందిస్తుంది. మూడు నెలల పాటు కస్టమర్లు రూ.149 ఖర్చు చేయాలి. వార్షిక జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్ ధర రూ.499. కంపెనీ సూపర్, ప్రీమియం ప్లాన్‌లను కూడా అందిస్తుంది. జియో హాట్‌స్టార్ సూపర్ ప్లాన్ నెలకు రూ.149, త్రైమాసికానికి రూ.349, సంవత్సరానికి రూ.1099 కు అందుబాటులో ఉంది. ప్రీమియం ప్లాన్ రూ.299 నుండి ప్రారంభమవుతుంది. ఇది ఒక నెల యాక్సెస్‌ను ఇస్తుంది. త్రైమాసిక ప్లాన్ రూ.699. జియో హాట్‌స్టార్ ప్రీమియం వార్షిక ప్లాన్ రూ.2199. ఈ మూడు ప్లాన్‌లు వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయి.

## బంగారం, వెండి కొనడానికి

# ఇది సరైన సమయమా? వేచి ఉండాలా?



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. ఇలాంటి పరిస్థితిలో సాధారణ పెట్టుబడిదారులకు ఎదురయ్యే అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కొనాలా లేక వేచి ఉండాలా అనేది. వివాహాలు లేదా ఇతర ముఖ్యమైన అవసరాల కోసం బంగారం, వెండి కొనుగోలు చేయాల్సిన.. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు నిరంతరం కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య, వాటి మెరుపు రోజురోజుకూ ఎగబాకుతోంది. ప్రతి పెట్టుబడిదారుడు, సామాన్యుడి మనస్సులో ప్రశ్న ఏమిటంటే, బంగారం, వెండి కొనడానికి ఇది సరైన సమయమా? లేదా వేచి ఉండాలా?. ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే 10 గ్రాములు బంగారం ధర రూ.1,56,600 కొత్త ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. వెండి కూడా మునుపటి అన్ని రికార్డులను బద్దలు కొట్టి కిలోకు రూ.3,45,00కు చేరుకుంది. ఇది హైదరాబాద్?లోని ధర.ప్రత్యక్ష రాబడి పరంగా, బంగారం, వెండి పెట్టుబడిదారులను ఆశ్చర్యపరిచాయి. డేటా ప్రకారం, సరిగ్గా ఒక సంవత్సరం క్రితం 10 గ్రాముల బంగారం కొనుగోలు చేసిన వ్యక్తి నేడు దాదాపు 80% లాభాన్ని చూశాడు. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో డబ్బు రెట్టింపు కావడానికి ఏడు నుండి ఎనిమిది సంవత్సరాలు పట్టినప్పటికీ, బంగారం, వెండి కేవలం ఒక సంవత్సరంలోనే రాబడిని అందించాయి. పెద్ద స్టాక్‌లు కూడా ఇవ్వలేకపోతున్నాయి. అందుకే పెట్టుబడిదారులు విలువైన లోహాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు ఏమిటి?**


భారీ పెరుగుదల వెనుక అనేక ప్రధాన అంతర్జాతీయ అంశాలు కారణమని నిపుణులు చెబుతున్నారు. అత్యంత ముఖ్యమైన కారణం గ్రీన్‌ల్యాండ్ సంక్షోభం, దానితో సంబంధం ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి వాతావరణాన్ని సృష్టించాయి. యుద్ధ ముప్పు లేదా పెద్ద సంఘర్షణ పెరిగినప్పుడల్లా పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ వంటి ప్రమాదకర పెట్టుబడుల నుండి బంగారం వంటి సురక్షితమైన ఎంపికలకు నిధులను మారుస్తారు. దీనిని సురక్షితమైన స్వర్గ డిమాండ్ అని పిలుస్తారు. ఇది బంగారం ధరలకు బలమైన మద్దతును అందించింది. అదనంగా అమెరికా డాలర్ బలహీనపడటం, జపాన్ ప్రభుత్వ బాండ్ల క్షీణత కూడా బంగారం మెరుపుకు దోహదపడ్డాయి. కరెన్సీలు, బాండ్లు బలహీనపడినప్పుడు పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. ఇంతలో పన్నుల గురించిన ఆందోళనలు, అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధం కూడా మార్కెట్లో భయాన్ని సృష్టించాయి. పెద్ద సంస్థాగత పెట్టుబడిదారులు డిమాండ్‌ను స్థిరంగా ఎక్కువగా ఉంచుతూ రిస్క్ తీసుకోవడం కంటే బంగారంలో తమ పెట్టుబడులను పెంచుతున్నారు.

**కొనాలా లేక వేచి ఉండాలా?**

వెండి ధర బంగారం కంటే కూడా వేగంగా పెరుగుతోంది. దీనికి పారిశ్రామిక డిమాండ్ ఒక ప్రధాన కారణం. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎఐ సర్వర్లు వంటి ఆధునిక రంగాలకు గణనీయమైన మొత్తంలో వెండి అవసరం. డిమాండ్ వేగంగా పెరుగుతోంది. కానీ సరఫరా పరిమితంగా ఉంది. అందుకే వెండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. భవిష్యత్‌కు బంధించి ప్రపంచ ఉద్రిక్తతలు, అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలలో ఈ పెరుగుదల ధోరణి కొంతకాలం కొనసాగవచ్చని నిపుణులు భావిస్తున్నారు. వెండి ధరలు కిలోకు రూ.3.5-4 లక్షలకు చేరుకోవచ్చని, బంగారం ధరలు కూడా మరింత ఎక్కువ స్థాయికి చేరుకోవచ్చని మార్కెట్ వార్తలు వస్తున్నాయి. అయితే పరిస్థితి మెరుగుపడితే లేదా వడ్డీ రేట్లు మారితే ధరలు దిద్దుబాటు లేదా తగ్గుదల కూడా చూడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో సాధారణ పెట్టుబడిదారులకు ఎదురయ్యే అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కొనాలా లేక వేచి ఉండాలా అనేది. వివాహాలు లేదా ఇతర ముఖ్యమైన అవసరాల కోసం బంగారం, వెండి కొనుగోలు చేయాల్సిన కుటుంబాలు వారి అవసరాల ఆధారంగా దశలవారీగా కొనుగోళ్లు చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ధరల హెచ్చుతగ్గుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒకేసారి పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టడం కంటే నెమ్మదిగా, ఆలోచనాత్మకంగా పెట్టుబడి పెట్టాలని కూడా పెట్టుబడిదారులకు సలహా ఇస్తున్నారు.

# రోజుకు నగదు లావాదేవీల పరిమితి ఎంత?

## ఈ లిమిట్ దాటితే జరిమానా!



మీరు పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు చేస్తే జాగ్రత్తగా ఉండండి. ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు ప్రతి పెద్ద నగదు లావాదేవీని ట్రాక్ చేస్తుంది. అన్ని పెద్ద చెల్లింపులను బ్యాంక్ బదిలీ లేదా యుపిఐ ద్వారా చేయడానికి ప్రయత్నించండి.. డిజిటల్ చెల్లింపుల వినియోగం వేగంగా పెరుగుతున్న నేటి కాలంలో ప్రభుత్వం, ఆదాయపు పన్ను శాఖ రెండూ నగదు లావాదేవీలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. నల్లధనం, పన్ను ఎగవేతను నిరోధించడం దీని లక్ష్యం. కొన్నిసార్లు ప్రజలు తమకు తెలియకుండానే పెద్ద మొత్తంలో డబ్బును నగదు రూపంలో బదిలీ చేస్తారు. ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని ఉల్లంఘించవచ్చు. అందుకే భవిష్యత్తులో జరిమానాలు లేదా నోటీసులను నివారించడానికి నగదు పరిమితులకు సంబంధించిన నియమాలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యం.

**నగదు లావాదేవీలు రోజుకు రూ.2 లక్షలకు మాత్రమే పరిమితం:**

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 యాక్ట్ ప్రకారం.. ఒక వ్యక్తి ఒక రోజులో రూ.2 లక్షల వరకు మాత్రమే నగదు లావాదేవీలు చేయవచ్చు. అంటే ఒకే రోజులో ఒకే వ్యక్తి నుండి రూ.2 లక్షల కంటే ఎక్కువ నగదు అందుకోవడం నిబంధనల ఉల్లంఘన అవుతుంది. బహుమతి, రుణం, వ్యాపార చెల్లింపు లేదా ఏదైనా ఇతర లావాదేవీ అయినా ఏ రూపంలోనైనా అందుకున్న నగదుకు ఈ నియమం వర్తిస్తుంది. ఉదాహరణకు మీరు ఎవరికైనా రూ.3 లక్షల నగదు ఇచ్చినా లేదా స్వీకరించినా, ఆదాయపు పన్ను శాఖ దానిని స్వాధీనం చేసుకోవచ్చు. ఆ తర్వాత మీకు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందవచ్చు. ఆ మొత్తాన్ని వివరించమని అడుగుతుంది. అప్పుడు మీరు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. మీరు ఇచ్చే సమాధానంతో ఆదాయపు పన్ను శాఖ సంతృప్తి చెందితే సరి లేకుంటే మీకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

**ఈ లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖ కూడా పర్యవేక్షిస్తుంది:**

పన్ను శాఖ అనేక రకాల నగదు లావాదేవీలను పర్యవేక్షిస్తుంది. వాటిలో..

బ్యాంక్ డిపాజిట్ : మీరు ఒక సంవత్సరంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జమ చేస్తే.

క్రెడిట్ కార్డ్ బిల్ చెల్లింపు: రూ.1 లక్ష కంటే ఎక్కువ నగదుతో క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించినట్లయితే.

ఆస్తి ఒప్పందం: రూ.30 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తిని కొనుగోలు చేయడం లేదా అమ్మడం.

బహుమతి: రూ.50,000 కంటే ఎక్కువ నగదు బహుమతి అందుకున్నప్పుడు.

వ్యాపార చెల్లింపు: ఒక క్లయింట్ నుండి రూ.2 లక్షల కంటే ఎక్కువ నగదు అందినప్పుడు.

నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు:

ఒక వ్యక్తి సెక్షన్ 269యాక్ట్ ని ఉల్లంఘించినట్లయితే వారు అందుకున్న నగదుకు సమానమైన మొత్తాన్ని జరిమానా విధించవచ్చు. ఉదాహరణకు, మీరు రూ.2.5 లక్షల నగదును స్వీకరించినట్లయితే జరిమానా కూడా రూ.2.5 లక్షలు అవుతుంది. జీతం పొందే వారైనా, వ్యాపారవేత్త అయినా, ప్రొఫెషనల్ అయినా అన్ని వ్యక్తులకూ ఈ నియమం వర్తిస్తుంది. సాధారణ నగదు లావాదేవీలు కూడా పరిమితిని మించితే పన్ను శాఖ పరిశీలనలోకి రావచ్చని పన్ను నిపుణులు అంటున్నారు.

ఆదాయపు పన్ను నోటీసును ఎలా తప్పించుకోవాలి?

మీరు ఆదాయపు పన్ను నోటీసును తప్పించుకోవాలనుకుంటే ఈ నియమాలను పాటించండి:

అన్ని పెద్ద లావాదేవీలను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంకింగ్ మార్గాల ద్వారా చేయండి.

ప్రతి చెల్లింపును రికార్డ్ చేయండి. అది బిల్లు అయినా లేదా రసీదు అయినా.

బహుమతి లేదా రుణం విషయంలో లావాదేవీని రాతపూర్వకంగా ఉంచండి.

ఏదైనా కారణం చేత నగదు ఇవ్వవలసి వస్తే పరిమితిని గుర్తుంచుకోండి.

బ్యాంకులు, వ్యాపారాలకు వేర్వేరు నియమాలు:

వ్యాపారాలు కూడా తమ అకౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఒక వ్యాపారి కస్టమర్ నుండి రూ.2 లక్షల కంటే ఎక్కువ నగదును స్వీకరిస్తే వారు పన్ను నియమాలను ఉల్లంఘిస్తున్నారు. బ్యాంకులు, చీదీఖీజలు కూడా అన్ని పెద్ద నగదు లావాదేవీలను నివేదించడం తప్పనిసరి.

డిజిటల్ లావాదేవీలు ఎందుకు ముఖ్యమైనవి?

ప్రభుత్వం డిజిటల్ ఇండియా, నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు స్థిరంగా అడుగులు వేస్తోంది. ఇది పన్ను ఎగవేతను నివారిస్తుంది. నల్లధనాన్ని పర్యవేక్షించడాన్ని సులభతరం చేస్తుంది. లావాదేవీలు ట్రాక్ చేయబడతాయి. ఇది భవిష్యత్తులో పన్ను రిటర్న్?లను దాఖలు చేయడాన్ని కూడా సులభతరం చేస్తుంది. మీరు పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు చేస్తే జాగ్రత్తగా ఉండండి. ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు ప్రతి పెద్ద నగదు లావాదేవీని ట్రాక్ చేస్తుంది. అన్ని పెద్ద చెల్లింపులను బ్యాంక్ బదిలీ లేదా యుపిఐ ద్వారా చేయడానికి ప్రయత్నించండి. ఇది మీ డబ్బును సురక్షితంగా ఉంచడమే కాకుండా నోటీసులు లేదా జరిమానాలను కూడా నివారిస్తుంది.

# జనవరి 24న బ్యాంకులు మూసి ఉంటాయా? ఎందుకు..?

ప్రతి నెలలో బ్యాంకులకు రకరకాల సెలవులు ఉంటాయి. పండగలు, ఇతర కార్యక్రమాల సందర్భంగా ఆయా రాష్ట్రాలలో సెలవులు ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రతి నెల బ్యాంకు సెలవుల జాబితాను విడుదల చేస్తుంది. మరి జనవరి 24న బ్యాంకులు మూసి ఉంటాయా? మీరు రేపు శనివారం జనవరి 24న బ్యాంకును సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే ముందుగా బ్యాంకు సెలవుల గురించి తెలుసుకుని, ఆపై మీ బ్యాంకు పనుల కోసం ప్లాన్ చేసుకోవాలి. వేర్వేరు నగరాల్లోని బ్యాంకులు వేర్వేరు కారణాల వల్ల మూసి ఉండనున్నాయి. అందువల్ల బ్యాంకుకు వెళ్లే ముందు మీ నగరంలోని బ్యాంకు సెలవులను తనిఖీ చేయడం ముఖ్యం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు సెలవుల జాబితాను ముందుగానే విడుదల చేస్తుంది. ఏ నగరాలు ఏ రోజుల్లో ఎందుకు బ్యాంకులు మూసి ఉంటాయో తెలుసుకోవడం ముఖ్యం. బ్యాంకుకు వెళ్లే ముందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు సెలవుల జాబితాను తప్పకుండా తనిఖీ చేయండి. ఇప్పుడు 24న బ్యాంకు సెలవుల గురించి తెలుసుకుందాం.

**జనవరి 24 బ్యాంకు సెలవు**




ప్రతి నెల నెలా రెండవ, నాల్గవ శనివారాల్లో దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. అందువల్ల జనవరి 24న నాల్గవ శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉండనున్నాయి. జనవరి 23న దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ఉంది. వసంత పంచమి కారణంగా త్రిపుర, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో బ్యాంకులు మూసి ఉన్నాయి. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు/సరస్వతి పూజ/వీర్ సురేంద్రసాయి జయంతి/బసంత్ పంచమి కారణంగా ఆర్బీఐ ఈ సెలవు దినాన్ని ప్రకటించింది.

# వరదలతో ఈవీ కారు బ్యాటరీ డ్యామేజ్..

## బీమా కంపెనీకి షాకిచ్చిన వినియోగదారుల కమిషన్



బీమా క్లెయిమ్‌ను అన్యాయంగా తిరస్కరించినందుకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై కీలక తీర్పు వెలువడింది. హైదరాబాద్ వరదల కారణంగా దెబ్బతిన్న ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీకి పరిహారం చెల్లించాలంటూ రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. సేవల్లో లోపం స్పష్టంగా ఉందని తేల్చిన కమిషన్.. బీమా సంస్థ రూ.7.07 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. బీమా క్లెయిమ్‌ను అన్యాయంగా తిరస్కరించినందుకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై కీలక తీర్పు వెలువడింది. హైదరాబాద్ వరదల కారణంగా దెబ్బతిన్న ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీకి పరిహారం చెల్లించాలంటూ రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. సేవల్లో లోపం స్పష్టంగా ఉందని తేల్చిన కమిషన్.. బీమా సంస్థ రూ.7.07 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. హైదరాబాద్ మహానగరంలోని దిల్‌షుక్‌నగర్‌కు చెందిన సీబీఎస్ ఏజెన్సీస్ అనే సంస్థ 2022 ఫిబ్రవరి 10 నుంచి ఒక ఎలక్ట్రిక్ కారును ఉపయోగిస్తోంది. ఈ వాహనానికి సంబంధించి 2023 ఏప్రిల్‌లో రూ.13.84 లక్షల విలువైన ప్రైవేట్ కార్ స్టాండలోన్ ఓన్ డ్యామేజ్ పాలసీని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి తీసుకుంది. అయితే అదే నెల చివర్లో హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఇంటి బయట నిలిపిన కారు నీటమునిగి తీవ్రంగా దెబ్బతింది. మే 4న వాహనాన్ని అధికారిక సర్వీస్ సెంటర్ అయిన తేజస్వీ ఆటోమొబైల్స్‌కు తరలించారు. కారును పరిశీలించిన సర్వీస్ సెంటర్ సిబ్బంది.. ఏబీఎస్ కంట్రోలర్ మార్పిడికి రూ.20 వేలుగా, బ్యాటరీ పూర్తిగా దెబ్బతినడంతో రూ.7,07,589.75 ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అయినప్పటికీ బీమా కంపెనీ నియమించిన సర్వేయర్ జూలై 31న క్లెయిమ్‌ను తిరస్కరించాడు. నష్టం ప్రమాద కారణాలతో సరిపోలడం లేదని స్పష్టం చేశాడు. ఈ నిర్ణయంపై సంస్థ ఐఆర్‌డీఏఐ గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది దీంతో సీబీఎస్ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్‌నర్ సంతోష్ దయానంద్ 2023 డిసెంబర్ 28న వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. వాహన మరమ్మతులు, పార్కింగ్ ఛార్జీలు, అద్దె వాహన ఖర్చులు, వ్యాపార నష్టం, మానసిక వేదన కలిపి రూ.17 లక్షలకు పైగా పరిహారం కోరారు. విచారణ అనంతరం కమిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది. వరదల వల్ల జరిగిన నష్టాన్ని సమగ్రంగా పరిశీలించకుండా.. సర్వేయర్ నేరుగా క్లెయిమ్?ను తిరస్కరించడం స్పష్టమైన సేవా లోపమని పేర్కొంది. అయితే పార్కింగ్ ఛార్జీలు, వ్యాపార నష్టం వంటి అంశాలకు పక్కా ఆధారాలు లేవని భావించి వాటిని కొట్టివేసింది. ఫలితంగా యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బ్యాటరీ నష్టానికి రూ.7,07,589.75ను, కేసు దాఖలు చేసిన తేదీ నుంచి అమలు వరకు 9 శాతం వడ్డీతో పాటు.. సర్వీస్ ఛార్జీల కింద రూ.20 వేలు, మానసిక వేదనకు పరిహారంగా 50 వేల రూపాయలను 45 రోజులలోగా చెల్లించాలని కమిషన్ ఆదేశించింది.

ఆ ప్రాంతవాసులను

# వణికిస్తున్న పెద్దపులి సంచారం..

## బీకేర్‌ఫుల్.. కంట పడ్డారో..



ఏలూరు జిల్లా ఏజెన్సీలో పెద్దపులి సంచారం స్థానికుల కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. నిత్యం జనాలకు చెందిన పశువులపై దాడి చేస్తూ వాటిని హతమార్చుతుంది. ఇప్పటికే 5 ఆవులపై వరుసగా దాడి చేసి చంపేయడంతో భయంతో వణికిపోతున్నారు స్థానికులు. ఏ క్షణాన ఎటువైపు వచ్చి దాడి చేస్తుందోనని పోలాని వెళ్లాలంటే భయపడి ఇంట్లోనే గడుపుతున్నారు. ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలను పెద్దపులి సంచారం కలవర పెడుతుంది. రోజూ ఏదో ఒక పశువుల మందపై దాడి చేస్తూ మూగజీవాలను పీక్కు తింటుంది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులకు పులి కదలికలను గుర్తించేందుకు స్థానికంగా కెమెరాలను అమర్చారు. కెమెరాకు చిక్కిన చిత్రాల ఆధారంగా బుట్టాయగూడెం మండలం పందిరిమామిడి గూడెం, కామవరం, గుబ్బల మంగమ్మ గుడి దారి లోని అంతర్వేదిగూడెం, నాగులగూడెం ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో స్థానిక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగా తిరగాలని ఫారెస్ట్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలతో పాటు పాదముద్రల సహాయంతో పులి కదలికలను ఫారెస్ట్ అధికారులు గమనిస్తున్నారు. ఈ పులి తెలంగాణా పరిధిలోని కావడి గుడ్ల నుంచి ఏపీలోకి ప్రవేశించిందని అధికారులు భావిస్తున్నారు. ఆపులి వచ్చిన మార్గంలో తిరిగి వెనక్కు వెళ్లే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ పులి పందిరిమామిడి గూడెం, ఇనుమూరు, గాడిదబోరు, అంతర్వేదిగూడెం పరిసరగ్రామాల పరిధిలో తిరుగుతుందన్నారు. అందుకే రాత్రి పూట ఒంటరిగా తిరగవద్దని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. స్థానికులకు ఎక్కడైనా పులి కదలికలు కనిపిస్తే వెంటనే ఈ నెంబర్?లకు 9505499141, 9440810223, 9550902333, 9908880327 లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. పులి భయంతో అడవిలోకి పుల్లలకోసం వెళ్లాలన్నా, వ్యవసాయ పనులకు పోవాలన్నా భయం కలుగుతుందని స్థానికులు చెబుతున్నారు.

కోదండ రాముడి విల్లుపై

# ఏమేం చెక్కారో తెలుసా..?






శ్రీరాముడి ఆయుధం కోదండం. శక్తి ఉన్నా సంయమనంతో వినియోగించిన మహనీయుడు శ్రీ రాముడు. లంకకు వెళ్లే సమయములో సముద్రుడిని శాంతిప చేయటం కోసం కోదండాన్ని శ్రీరాముడు ఎత్తగానే సముద్రుడు ప్రత్యక్షమవుతాడు. శ్రీరాముని బలానికి కాదు ఆయన ధర్మనిరతిని కీర్తించి దారి ఇస్తాడు. అందుకే శ్రీరాముని కోదండం.. యుగాలు గడుస్తున్నా శ్రీరాముడు పురుషోత్తముడిగా పూజలు అందుకుంటూనే ఉన్నారు. త్రేతాయుగంలో ధర్మానికి మార్గదర్శకునిగా తన ఆచరణతో ఆదర్శంగా నిలిచారు. తండ్రి మాట కోసం రాజ్య త్యాగం, సీత అపహరణ జరిగిన సమయంలో పతి ధర్మం కోసం చేసిన నడక , సముద్రం దాటి సాగించిన లంకా యాత్ర, రావణ సంహారం ద్వారా శ్రీ రాముడు సాధించిన ధర్మ విజయం కలియుగంలోనూ మనుషులకు ఆచరణీయ మార్గాలు. శ్రీ రాముడు చేతిలో ఉండే ధనుస్సు ధర్మానికి ప్రతీకగా హిందువులు భావిస్తారు. నిత్యం భగవంతునిగా పూజలందుకుంటున్న ఆ అయోధ్యారాముడు కోట్లాది మంది ఆరాధ్యదైవం. ఆయన ఆయుధం కోదండం. శక్తి ఉన్నా సంయమనంతో వినియోగించిన మహనీయుడు శ్రీ రాముడు. లంకకు వెళ్లే సమయములో సముద్రుడిని శాంతిప చేయటం కోసం కోదండాన్ని శ్రీరాముడు ఎత్తగానే సముద్రుడు ప్రత్యక్షమవుతాడు. శ్రీరాముని బలానికి కాదు ఆయన ధర్మనిరతిని కీర్తించి దారి ఇస్తాడు. అందుకే శ్రీరాముని కోదండం ఆయుధం అధికారం, బలంకు చిహ్నం కాదు.. మర్యాద, త్యాగం, న్యాయ బద్ధమైన అంశాల సందేశంగా భావిస్తారు.

**పంచలోహ కోదండంపై ఏముందంటే..**

శ్రీరాముని జన్మ స్థలమైన అయోధ్యకు శ్రీరాముని కోసం తయారు చేయించిన 286 కిలోల బరువు ఉన్న పంచలోహ కోదండం చేరుకుంది. ఈ నెల 3న ఒరిస్సా నుంచి శోభాయాత్రగా సనాతన జాగరణ్ మంచ్, రూర్కెలా శోభాయాత్ర నిర్వహిస్తూ అయోధ్యకు కోదండంను తీసుకువచ్చింది. అంతకు ముందు బంగారం, వెండి, అల్యూమినియం, జింక్, ఇనుము మొత్తం ఐదు లోహాలు వాడి తయారు చేయించిన కోదండంకు పూరిలో భగవాన్ జగన్నాధుని దర్శనం చేయించారు. శిల్పకారులు 8 నెలలపాటు తమిళనాడులోని కాంచీపురంలో శ్రమించి తయారుచేసిన కోదండం పై కార్గిల్ యుద్ధం, భారతీయ సైన్యం వీరత్వం, పరాక్రమ విజయాలు చెక్కారు. శ్రీరాముడి మార్గాన్ని ఆచరించే కోట్లాది మందికి ఈ కోదండం సైతం ఎల్లప్పుడు ధర్మం, న్యాయం, మర్యాదలను పాటించాలనే సందేశాన్ని పంచుతుంది.

లోకేష్ జన్మదినాన్ని ప్రజాసేవ మహోత్సవంగా

# మలిచిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** లోకేష్ జన్మదినాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాసేవ ఉద్యమంగా మలిచిన అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు రక్తదానం, విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పేదలకు వస్త్రదానం, ఆసుపత్రిలో రోగులకు పోషకాహారం, చిరు వ్యాపారులకు రుణాల పంపిణీతో ప్రజల్లో విశేష స్పందన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అమలాపురం నియోజకవర్గంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో వరుసగా సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఒకే రోజులో నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందనను రాబట్టాయి. అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మెగా రక్తదాన శిబిరంతో ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందరావు, యువత అధిక సంఖ్యలో రక్తదానం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది యువకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని స్థానిక బుద్దల నాగరత్నం బ్లడ్ బ్యాంక్?కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బండారులంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అమలాపురం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ సొంత ఆర్థిక సహకారంతో ఈ మెటీరియల్?ను సుమారు రెండు వేల మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలన్న లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన చెరుకూరి సాయిరామ్?ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగు యువత ప్రతినిధులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. బండారులంక గ్రామంలో పేద కుటుంబాలు, వృద్ధులకు వస్త్రదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులు సమకూర్చిన కొత్త దుస్తులను నిరుపేదలకు అందజేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకువచ్చారు. గ్రామ ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పేదరిక నిర్మూలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలు, ఇతర రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి



రోగులతో ముఖాముఖి మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రోగులకు ధైర్యం చెప్పడంతో పాటు ఆసుపత్రి సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం కింద అమలాపురం పట్టణానికి చెందిన 338 మంది లబ్ధిదారులకు 73 లక్షల రూపాయల విలువైన రుణాల చెక్కులను ఎమ్మెల్యే ఆనందరావు పంపిణీ చేశారు. వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. లోకేష్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, రక్తదానం నుంచి విద్య, వైద్యం, పేదల సంక్షేమం, ఉపాధి కల్పన వరకు నియోజకవర్గమంతా ప్రజాసేవ పండుగలా నిర్వహించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నాయకత్వంపై ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

ఎస్పీ, డిఎస్పీలను

# మర్యాద పూర్వకంగా కలిసిన మండపేట రూరల్ సిఐ

### రూరల్ సర్కిల్ ఎస్సైలతో కలిసి ఉన్నతాధికారులను కలిసిన సిఐ దొర రాజు





**మండపేట రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భాగమైన మండపేట నియోజకవర్గం ను తూర్పుగోదావరి జిల్లాలో విలీనం జరిగించిన నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్యా లను మండపేట రూరల్ సిఐ సీఐ పి.దొరరాజు, సర్కిల్ ఎస్సైలు వి.కిషోర్, డి.సురేష్‌బాబు, జి.హరీష్‌లతో కలసి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణ, పరిపాలనకు సంబంధించిన పలు విషయాలను ఉన్నత అధికారులతో కలిసి చర్చించినట్లు మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు పేర్కొన్నారు.

# టిబి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత : డాక్టర్ జ్ఞానచంద్ర



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని కనుపూరు గ్రామంలో ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎక్సరే క్యాంపు నిర్వహించినట్లు కోరుకొండ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జ్ఞానచంద్ర తెలిపారు. శుక్రవారం కనుపూరు గ్రామంలో టీబీ నిర్మూలన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ జ్ఞానచంద్ర మాట్లాడుతూ టీబీ రూపుమాపడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని, టిబి అంతానికి కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డయాబెటిక్, పొగాకు ఉత్పత్తుల వాడకం, మద్యపానం వాడకం వల్ల వచ్చే వ్యాధులను వివరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 60సంవత్సరములు పైబడిన వారికి కళ్లె పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే మొబైల్ హ్యాండ్ హెల్డ్ ఎక్సరే పరికరంతో అవసరమైన వారికి ఎక్సరే పరీక్షలు నిర్వహించ మన్నారు. 46 మందికి ఎక్సరేలు తీసి,వ్యాధి నిర్ధారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ జి సుచిత్రప్రియ కౌన్సిలింగ్ నిర్వహించి, ల్యాబ్ టెక్నీషియన్ హర్ష రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య భవనంలో టీబీ నిర్మూలనకు అందరూ ప్రతిజ్ఞ చేసారు. ఈకార్యక్రమంలో ఎస్టిఎస్ శ్రీనివాస్, అమృత, హెల్త్ అసిస్టెంట్ ఆర్‌డిఐ రాజు, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశలు విజయ, కృష్ణవేణి, పరంజ్యోతి పాల్గొన్నారు.

రాయవరంలో ఘనంగా

# యువనేత లోకేష్ జన్మదిన వేడుకలు

### యువనాయకుని జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించిన యువత



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన రాయవరంలో తేదేపా గ్రామ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తేదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు కోట వెంకటరమణ అధ్యక్షతన ఉదయం స్థానికంగా గల వృద్ధాశ్రమం లోని వృద్ధులకు బ్రెడ్డు,పాలు అందించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత కార్యకర్తలంతా కలిసి తెదేపా కార్యాలయం నుండి డిజె సౌండ్ లతో, బైక్ లపై ర్యాలీ ని నిర్వహిస్తూ గ్రామ రహదారి లో గల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలంతా కలిసి మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకును కత్తిరించి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం భారీగా బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రహదారి వెంట బైక్ ర్యాలీ నిర్వహించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన తేదేపా నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దాలిపర్తి వేమన ఆధ్వర్యంలో

# మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మానవ వనరుల అభివృద్ధి, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ "మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు" సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ మరియు అభివృద్ధి "కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన" ఆధ్వర్యంలో "సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ వారి" దివ్యాంగుల పలుకు పాఠశాల యందు "మంత్రి నారా లోకేష్ గారి పుట్టినరోజు" కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దాలిపర్తి వేమన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నారా లోకేష్ ఎంతగానో పాటుపడుతున్నారని, ఇతర దేశాల నుండి పెట్టుబడులను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి లోకేష్ గారి పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యార్థుల పట్ల పాఠశాలల పట్ల ఎంతో శ్రద్ధ వహించడమే కాకుండా, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బట్టలను, బ్యాగులను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయడంలో వారి పాత్ర ఎంతో ఉందని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ మంత్రి నారా లోకేష్ బాబు రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, లోకేష్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు అందరికీ పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు మరియు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పేరూరి గంగాధరం, ఆళ్ల విటల్ , దాసరి సాగర్ పాల్గొనడం జరిగింది.

# భావితరాల నాయకుడు నారా లోకేష్

### తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తండ్రిని మించిన తనయుడుగా యువనేత, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ బాబు అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మత్స నాగబాబు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన లోకేష్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత వేగుళ్ళ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఒకప్పుడు తనని విమర్శించిన వాళ్లందరూ నోర్లు వెళ్లబెట్టేలా యువనేత లోకేష్ పరిపాలన చేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు ఎంత కృషి చేస్తున్నారో లోకేష్ అంతకు మించిన కృషి చేస్తూ తండ్రిని మించిన తనయుడిగా ఎదుగుతున్నారన్నారు. భావితరాల్లో ఆయన మరింత ప్రత్యేకమైన పాత్ర పోషించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2019 నుండి 2024 వరకు ఆయనను శాసన మండలి లో వైసీపీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. అవహేళనలు లెక్క చేయకుండా రాటు తేలి ఈనాడు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, రెడ్డి ప్రసాద్ , బుంగ సంజయ్, టీడీపీ నాయకులు, మల్లిపూడి గణేష్, వాదా ప్రసాద్, మెకానిక్ కరీం, జొన్నపల్లి సూర్యారావు, కౌన్సిలర్ లు, టిడిపి నాయకులు , వార్డు ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడా వాయిస్

### శుభ్‌మన్ గిల్‌ను
# పట్టుకున్న పార్థ్ 'భూతం'..
### రంజీలో రెండు సార్లు అట్టర్ ఫ్లాప్



టీమిండియా స్టార్ ఓపెనర్, ప్రిన్స్ అని ముద్దుగా పిలుచుకునే శుభ్‌మన్ గిల్ ఇప్పుడు తీవ్ర విమర్శల పాలవుతున్నాడు. రంజీ ట్రోఫీలో సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్‌లో గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ దారుణంగా విఫలమయ్యారు. రెండో ఇన్నింగ్స్‌లోనైనా పుంజుకుంటాడని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. టీమిండియా స్టార్ ఓపెనర్, ప్రిన్స్ అని ముద్దుగా పిలుచుకునే శుభ్‌మన్ గిల్ ఇప్పుడు తీవ్ర విమర్శల పాలవుతున్నాడు. రంజీ ట్రోఫీలో సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్‌లో గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ దారుణంగా విఫలమయ్యారు. మరీ ముఖ్యంగా ఈ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఒకే బౌలర్ చేతిలో అతను బలైపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సౌరాష్ట్ర స్పిన్నర్ పార్థ్ భూత్ మాయాజాలానికి గిల్ ఏమాత్రం సమాధానం చెప్పలేకపోయాడు. రెండు సార్లు ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగడంతో గిల్ టెక్నిక్‌పై మళ్ళీ ప్రశ్నలు మొదలయ్యాయి. రాజ్‌కోట్ వేదికగా పంజాబ్, సౌరాష్ట్ర మధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక ఆసక్తికర పోరు కనిపించింది. టీమిండియా భవిష్యత్తు సూపర్ స్టార్‌గా భావించే శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్?లో తన ముద్ర వేయలేకపోయాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కనీసం ఖాతా తెరవకుండానే వెనుదిరిగిన గిల్, రెండో ఇన్నింగ్స్‌లోనైనా పుంజుకుంటాడని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. కేవలం 14 పరుగులు చేసి మరోసారి పెవిలియన్ చేరాడు. విశేషం ఏమిటంటే.. రెండు సార్లు పార్థ్ భూత్ వేసిన బంతులకు ఎల్బీడబ్ల్యూగా దొరికిపోవడం గిల్ బలహీనతను ఎత్తిచూపుతోంది. కేవలం ఫ్లాట్ పిచ్‌లపై మాత్రమే గిల్ పరుగులు చేయగలడని, బంతి తిరిగే పిచ్‌లపై అతను తడబడతాడని నెటిజన్లు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు పంజాబ్ బ్యాటర్లను పార్థ్ భూత్ తన స్పిన్ మాయాజాలంతో హడలెత్తించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 33 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టిన పార్థ్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే జోరును కొనసాగించాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి కేవలం 8 పరుగులు ఇచ్చి మరో 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అంటే ఒకే మ్యాచ్?లో 10 వికెట్లు తీసి సౌరాష్ట్రను గెలుపు ముంగిట నిలబెట్టాడు. పార్థ్ అద్భుత బౌలింగ్ ధాటికి పంజాబ్ జట్టు రెండో రోజే ఓటమి అంచున చేరింది.

**ఎవరీ పార్థ్ భూత్**

గుజరాత్‌లోని జునాగఢ్‌కు చెందిన పార్థ్ భూత్ ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చిన లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్. తని తండ్రి ఒక ప్రాపర్టీ డీలర్. వారి కుటుంబంలో ప్రొఫెషనల్ క్రికెట్ ఆడిన మొదటి వ్యక్తి పార్థే. జునాగఢ్‌లో సరైన క్రికెట్ అకాడమీలు లేకపోయినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా మొండి పట్టుదలతో 2019లో ఫస్ట్ క్లాస్ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. ఇప్పటివరకు 21 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 66 వికెట్లు తీసి తన సత్తా చాటాడు. ఏడుసార్లు ఒకే ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన రికార్డు ఇతనికి ఉంది. కేవలం బౌలింగ్ మాత్రమే కాదు, లోయర్ ఆర్డర్‌లో వచ్చి బ్యాటింగ్‌లోనూ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాది ఆల్ రౌండర్ అనిపించుకున్నాడు. ఈ ప్రదర్శనతో పార్థ్ భూత్ పేరు ఇప్పుడు మార్మోగిపోయింది. శుభ్‌మన్ గిల్ వంటి క్వాలిటీ బ్యాటర్‌ను ఒకే మ్యాచ్‌లో రెండుసార్లు అవుట్ చేయడం అంటే అది చిన్న విషయం కాదు. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే, పార్థ్ త్వరలోనే ఐపీఎల్, టీమిండియా సెలక్టర్ల దృష్టిలో పడటం ఖాయం. మరోవైపు సౌతాఫ్రికా పర్యటన, రాబోయే సిరీస్‌లకు ముందు గిల్ ఇలా ఫామ్ కోల్పోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను కాస్త ఆందోళనలో పడేస్తోంది.

# రాయ్‌పూర్‌లో సెంచరీ కొట్టిన భారత్..
### టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న సూర్య

రాయ్‌పూర్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో 20 సమరానికి తెరలేచింది. ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ఎందుకంటే భారత గడ్డపై టీమిండియా ఆడుతున్న 100వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఇది. రాయ్‌పూర్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో 20 సమరానికి తెరలేచింది. ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ఎందుకంటే భారత గడ్డపై టీమిండియా ఆడుతున్న 100వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఇది. ఈ చారిత్రాత్మక పోరులో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏమాత్రం ఆలోచించకుండా బౌలింగ్ ఎంచుకున్నాడు. మంచు ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో పాటు, ఇక్కడ ఛేజింగ్ సులభం అనే ఉద్దేశంతో కివీస్?ను ముందే బ్యాటింగ్?కు ఆహ్వానించాడు.టీమిండియా నేడు రాయ్?పూర్?లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక అరుదైన ఘనతను అందుకుంటోంది. స్వదేశంలో 100వ టీ20 మ్యాచ్ ఆడుతున్న దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. 5 మ్యాచ్?ల ఈ టీ20 సిరీస్‌లో ఇప్పటికే మొదటి మ్యాచ్ గెలిచి 1-0 ఆధిక్యంలో ఉన్న భారత్, నేడు గెలిస్తే సిరీస్‌పై పట్టు సాధిస్తుంది. రాయ్?పూర్ పిచ్ గతంలో బ్యాటింగ్‌కు అనుకూలించిన దాఖలాలు ఉన్నాయి. 2023లో ఇక్కడ ఆస్ట్రేలియాను ఓడించిన భారత్, అదే సెంటిమెంట్?ను నేడు కూడా కొనసాగించాలని భావిస్తోంది. రాత్రి వేళ మంచు కురిసే అవకాశం ఉండటంతో టాస్ గెలిచిన సూర్య



తెలివిగా బౌలింగ్ తీసుకున్నాడు, తద్వారా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ సులభం అవుతుంది. గణాంకాల పరంగా చూస్తే.. భారత్, న్యూజిలాండ్ జట్లు ఇప్పటివరకు 26 సార్లు టీ20ల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 15 సార్లు విజయం సాధించగా, కివీస్ 10 సార్లు గెలిచింది. ఇక భారత గడ్డపై ఆడిన 12 మ్యాచ్‌లలో భారత్ 8 సార్లు గెలిచి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. కివీస్ జట్టు భారత్‌లో కేవలం 4 సార్లు మాత్రమే గెలిచింది. ఈ రికార్డులు చూస్తుంటే నేటి మ్యాచ్‌లో కూడా భారత్‌దే పైచేయి అనిపిస్తోంది. వరల్డ్ కప్ 2026 సన్నాహాల్లో భాగంగా యువ ఆటగాళ్లకు ఈ సిరీస్ ఎంతో కీలకంగా మారింది. భారత జట్టులో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో అభిషేక్ శర్మ, సంజూ శామ్సన్, హార్దిక్ పాండ్యా వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి పటిష్టంగా కనిపిస్తున్నారు. అక్షర్ పటేల్ లేదా కుల్దీప్ యాదవ్ మధ్య పోటీ నెలకొనగా, తుది జట్టులో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ కూడా తన జట్టును సిరీస్‌లో నిలబెట్టడానికి గ్లెన్ ఫిలిప్స్, డెవాన్ కాన్వే వంటి సీనియర్లపై ఆశలు పెట్టుకున్నాడు.

# తన గోతిని తానే తవ్వుకున్న బంగ్లాదేశ్..

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకున్న మొండి నిర్ణయం ఆ దేశ క్రికెట్ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తోంది. ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తప్పించారన్న కోపంతో భారత్ వేదికగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026కు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ ప్రభుత్వం తెగేసి చెప్పింది. వరల్డ్ కప్ నుంచి తప్పుకోవడమే కాకుండా.. భవిష్యత్తులో భారీ ఆదాయాన్ని, టోర్నీల ఆతిథ్య హక్కులను కూడా బంగ్లాదేశ్ కోల్పోయే ప్రమాదం కనిపిస్తోంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ఆ దేశ ప్రభుత్వం కలిసి ఐసీసీతో తలపడటం ప్రస్తుతం క్రికెట్లో పెను సంచలనంగా మారింది. అసలు వివాదం ఐపీఎల్ నుంచి మొదలైంది. స్టార్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి బీసీసీఐ పంపించేయడంతో, బంగ్లాదేశ్ బోర్డు దానిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతికారంగా భారత్‌లో జరిగే టీ20 వరల్డ్ కప్‌కు రాబోమని, తమ మ్యాచ్‌లను వేరే దేశానికి మార్చాలని డిమాండ్ చేసింది. అయితే ఐసీసీ ఈ డిమాండ్‌ను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఆడాలనుకుంటే భారత్‌కు రావాల్సిందేనని, లేదంటే టోర్నీ నుంచి తప్పుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొండి పట్టు వల్ల బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను వరల్డ్ కప్‌లోకి తీసుకునే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఈ వివాదం వల్ల బంగ్లాదేశ్‌కు జరిగే నష్టం ఊహాతీతం. ప్రధానంగా 2031లో భారత్‌తో కలిసి బంగ్లాదేశ్ వన్డే వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడు ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ, ఆ ఆతిథ్య హక్కులను బంగ్లాదేశ్ నుంచి వెనక్కి తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ ఆతిథ్యం చేజారితే, బంగ్లాదేశ్ ఆర్థికంగా కుప్పకూలడం ఖాయం. ఒక మెగా టోర్నీ ద్వారా వచ్చే వేల కోట్ల రూపాయల స్పాన్సర్‌షిప్, టికెట్ ఆదాయాన్ని ఆ దేశం కోల్పోతుంది. ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కూడా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇరుక్కుపోయింది. ఐసీసీ నుంచి బంగ్లాదేశ్‌కు ఏటా సుమారు 325 కోట్ల బంగ్లాదేశీ టకా (దాదాపు రూ.250 కోట్లు) ఆదాయం

### 2031 వరల్డ్ కప్ హోస్టింగ్ కూడా కట్



అందుతుంది. నిబంధనల ఉల్లంఘున కింద ఈ నిధులను ఐసీసీ నిలిపివేసే ఛాన్స్ ఉంది. అదనంగా వరల్డ్ కప్‌లో ఆడితే వచ్చే ప్రైజ్ మనీని కూడా వారు వదులుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఆ దేశంలో క్రికెట్ ప్రజాదరణ ఉన్నప్పటికీ, బోర్డు తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం వల్ల క్రీడాకారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఆంక్షలు కేవలం పురుషుల జట్టుకే పరిమితం కాకపోవచ్చు. బంగ్లాదేశ్ మహిళా జట్టు, అండర్-19 జట్లను కూడా రాబోయే ఐసీసీ టోర్నీల నుంచి నిషేధించే యోచనలో ఐసీసీ ఉన్నట్లు తెలుస్తోంది. అదే గనుక జరిగితే బంగ్లాదేశ్ క్రికెట్ మ్యాపులో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. బీసీసీఐ వంటి పవర్ఫుల్ బోర్డుతో పెట్టుకోవడం వల్ల ఇతర దేశాల క్రికెట్ బోర్డులు కూడా బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడేందుకు వెనకాడవచ్చు. మొత్తానికి ముస్తాఫిజుర్ విషయంలో మొదలైన చిన్న చిచ్చు, ఇప్పుడు బంగ్లాదేశ్ క్రికెట్ సామ్రాజ్యాన్నే దహించేలా కనిపిస్తోంది.

# గ్రౌండ్ లో ఫీల్డింగ్ చేస్తున్నారా లేక నిద్రపోతున్నారా?

### సూర్య సేనకు ఫ్యాన్స్ చురకలు

టీ20 వరల్డ్ కప్ 2026కు సమయం దగ్గరపడుతోంది. ఈ మెగా టోర్నీకి సన్నద్ధమయ్యే క్రమంలో టీమిండియా ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ ఆడుతోంది. నాగ్‌పూర్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించినప్పటికీ, జట్టులో ఒక ప్రధాన లోపం స్పష్టంగా కనిపిస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026కు సమయం దగ్గరపడుతోంది. ఈ మెగా టోర్నీకి సన్నద్ధమయ్యే క్రమంలో టీమిండియా ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ ఆడుతోంది. నాగ్‌పూర్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించినప్పటికీ, జట్టులో ఒక ప్రధాన లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అదే ఫీల్డింగ్. బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తున్నా, బౌలింగ్‌లో వికెట్లు తీస్తున్నా.. ఫీల్డింగ్‌లో చేస్తున్న తప్పిదాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే వరల్డ్ కప్‌లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టీ20లో టీమిండియా 238 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం న్యూజిలాండ్‌ను 190 పరుగులకే కట్టడి చేసి 48 పరుగుల తేడాతో విజయం అందుకుంది. విజయం చూడటానికి ఘనంగానే ఉన్నా, ఫీల్డర్లు చేసిన తప్పిదాలు మ్యాచ్ గమనాన్ని మార్చేలా కనిపించాయి. ముఖ్యంగా కివీస్ విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ ఇచ్చిన అవకాశాలను భారత ఫీల్డర్లు చేజార్చారు. సంజూ శామ్సన్ ఒక సులువైన రన్-అవుట్ ఛాన్స్‌ను వదిలేశాడు. అప్పటికి ఫిలిప్స్ 41 పరుగుల వద్ద ఉన్నాడు, కానీ ఆ లైఫ్ లైన్‌ను అతను 78 పరుగుల వరకు వెళ్లి భారత్‌ను భయపెట్టాడు. కేవలం




రన్ అవుట్లు మాత్రమే కాదు, క్యాచ్‌ల విషయంలోనూ భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. రింకూ సింగ్ వంటి నమ్మకమైన ఫీల్డర్ కూడా మార్క్ చాప్‌మ్యాన్ ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. ఇక ఇన్నింగ్స్ ఆఖర్లో డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌లను అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ ఒకరి తర్వాత ఒకరు నేలపాలు చేశారు. ఒక్క మ్యాచ్‌లోనే మూడు క్యాచ్‌లు, రెండు రన్ అవుట్ మిస్సులు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. చిన్న జట్లతో ఆడేటప్పుడు ఇవి పెద్దగా అనిపించకపోవచ్చు కానీ, వరల్డ్ కప్ వంటి పెద్ద టోర్నీల్లో ఒక్క క్యాచ్ మ్యాచ్ ఫలితాన్నే మార్చేస్తుంది. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ భారత్ ఇలాంటి ఫీల్డింగ్ తప్పిదాల వల్లే సిరీస్ కోల్పోయింది. ఇప్పుడు టీ20ల్లోనూ అదే పునరావృతం కావడం ఆందోళనకరం. ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ పర్యవేక్షణలో జట్టు మెరుగుపడుతుందని ఆశించినా, మైదానంలో ఫలితాలు మాత్రం ఆశాజనకంగా లేవు. వరల్డ్ కప్ భారత్?లోనే జరగనుంది కాబట్టి, మన ఫీల్డర్లు సొంత గడ్డపై మరింత చురుగ్గా ఉండాలి. రాయ్‌పూర్ లో జరగబోయే రెండో మ్యాచ్ కైనా ఈ తప్పులను సరిదిద్దుకోకపోతే, సూర్యకుమార్ యాదవ్ సేనకు కష్టాలు తప్పవు. బౌలర్లు కష్టపడి వికెట్ అవకాశాలు సృష్టిస్తున్నప్పుడు, ఫీల్డర్లు సహకరించకపోతే వారి ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. వరల్డ్ కప్ గెలవాలంటే క్యాచ్ విన్ మ్యాచ్ అనే సూత్రాన్ని టీమిండియా తూచా తప్పకుండా పాటించాలి. మరి రాయ్‌పూర్ పోరులోనైనా మన ఫీల్డర్లు మెరుగ్గా రాణిస్తారో లేదో చూడాలి.

# నిఖిల్ 'స్వయంభు'పై సరికొత్త రూమర్.. నిజమేనా..?





టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'స్వయంభు' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని పీరియాడిక్ మైథలాజికల్ డ్రామాగా దర్శకుడు భరత్ కృష్ణమాచారి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో నితిన్ ఓ వారియర్ పాత్రలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను ఫిబ్రవరిలో 13గా లాక్ చేశారు మేకర్స్. అయితే, ఇప్పుడు ఈ చిత్ర రిలీజ్ డేట్ విషయంలో మరో వార్త సినీ సర్కిల్స్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాను ఫిబ్రవరి 13న రిలీజ్ చేయడం లేదని.. ఏప్రిల్ నెలలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని వేసవి బరిలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. దీంతో ఈ సినిమా ప్రమోషన్స్‌కు చాలా టైమ్ దొరుకుతుందని వారు ఆలోచిస్తున్నారట. కాగా, ఈ చిత్ర రిలీజ్ డేట్ విషయంలో నెలకొన్న అయోమయంపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను భువన్, శ్రీకర్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

ఈసారి హిస్టారికల్ కథతో..

# జెట్ స్పీడ్‌లో గోపీచంద్ నయ మూవీ షూటింగ్..

యాక్షన్ హీరో గోపీచంద్ వరుస ఫ్లాప్స్ తర్వాత రీసెంట్‌గా విశ్వం సినిమాతో హిట్ అందుకున్నాడు. విలన్‌గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోగా మారి ప్రేక్షకులను అలరిస్తున్నారు. నిజానికి గోపీచంద్ హీరోగా సినీ కెరీర్ మొదలు పెట్టాడు. తొలివలపు సినిమాతో హీరోగా మారాడు. తరువాత జయం, నిజం, వర్షం వంటి విజయ వంతమైన చిత్రాలలో ప్రతినాయక పాత్రలను పోషించాడు. మ్యాచో స్టార్ టి గోపీచంద్ చాలా కాలంగా సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. వరుసగా సినిమాలు చేస్తున్నా కూడా హిట్స్ మాత్రం అందుకోలేకపోతున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం విజనరీ దర్శకుడు సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న హిస్టారికల్ మూవీ గోపీచంద్33 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్నారు. పవన్ కుమార్ ప్రజెంట్స్ చేస్తున్న ఈ చిత్రం గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రాలలో ఒకటిగా రూపొందుతోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో చిత్ర బృందం భారీ, హై ఇంటెన్సిటీ క్లైమాక్స్ సీక్వెన్స్‌ని షూటింగ్‌ను ప్రారంభించింది. రాత్రిపూట చిత్రీకరించే క్లైమాక్స్ కోసం ప్రత్యేకంగా ఒక భారీ సెట్‌ను నిర్మించారు. దీనిని 25 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో పూర్తి చేయబోతున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ క్లైమాక్స్ టాలీవుడ్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, స్కేల్, ఎగ్జిక్యూషన్ పరంగా ఫస్ట్-ఆఫ్-ఇట్స్-కైండ్‌గా ఉండబోతుంది. ప్రేక్షకులకు మరచిపోలేని అనుభూతిని అందించనుంది. ఇప్పటికే విడుదలైన గోపీచంద్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్, గ్లింప్స్‌లో, పొడవైన జుట్టు, రగ్డ్ గడ్డం, వారియర్ గెటప్‌లో కనిపించడం భారీ అంచనాలను పెంచింది. ఇన్నోవేటివ్ కథనాలు, టెక్నికల్ ఫినెస్‌కు పేరుగాంచిన సంకల్ప్ రెడ్డి, భారత చరిత్రలో వెలుగులోకి రాని ఒక శక్తివంతమైన అధ్యాయాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నారు. సినిమా విజువల్ వండర్‌గా ఉండబోతోంది. గోపీచంద్ ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాకు టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్, అనుదీప్ దేవ్ సంగీత అందిస్తున్నారు.





# కరెక్ట్ టైంలో వస్తున్న క్లాసిక్ లవ్ స్టోరీ..

## నాగచైతన్య, సాయి పల్లవి మూవీ రీరిలీజ్ ఎప్పుడంటే

నాగ చైతన్య, సాయి పల్లవి, శేఖర్ కమ్ముల, SVCLLP, అమిగోస్ క్రియేషన్స్ ఆల్-టైమ్ క్లాసిక్ రొమాంటిక్ మూవీ లవ్ స్టోరీ. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. ఇక ఇప్పుడు ఈ సినిమా మరోసారి థియేటర్స్ లో సందడి చేయడానికి రెడీ అవుతుంది. అక్కినేని అందగాడు నాగ చైతన్య కెరీర్‌లో మరపురాని మైల్ స్టోన్ మూవీస్‌లో లవ్ స్టోరీ సినిమా ఒకటి. ఈ చిత్రంలో నాగ చైతన్య తెలంగాణ గ్రామానికి చెందిన డాన్సర్‌గా పూర్తిగా కొత్త పాత్రలో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే తెలంగాణ యాసలో అదరగొట్టాడు. దర్శకుడు శేఖర్ కమ్ముల చైని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఈ చిత్రంలో చై తన నటనలోని భావోద్వేగాల అందరినీ హత్తుకున్నాయి. ఆయన నటనకు విమర్శకులు, ప్రేక్షకులు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. హీరోయిన్ గా సాయి పల్లవి అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. చైతన్య-సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ, కుల, వర్గ భేదాలను దాటిన ప్రేమ కథను మరింత హృదయాన్ని తాకేలా చేసింది. గ్రామీణ తెలంగాణ జీవనశైలిని అద్భుతంగా, సున్నితంగా తెరపై ఆవిష్కరించారు దర్శకుడు శేఖర్ కమ్ముల. సంగీత దర్శకుడు పవన్ అందించిన అందించిన "నీ చిత్రమ్ చూసి, సారంగ దరియా" పాటలు సినిమా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్స్‌గా మారాయి. ఇప్పటికీ అన్ని ప్రముఖ మ్యూజిక్ ప్లాట్‌ఫార్మ్‌లలో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పుడు, మేకర్స్ ఈ ఆల్ టైమ్ క్లాసిక్ రొమాంటిక్ సాగా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా రీరిలీజ్ చేస్తున్నారు. కోవిడ్ సమయంలో 2021లో విడుదలైన ఈ చిత్రం సవాళ్లను దాటుకొని బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ా్ఎజూ్రా, అమిగోస్ క్రియేషన్ బ్యానర్లపై నిర్మాతలు నారాయణ్ దాస్ కె నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని ఒక ప్రేమకావ్యంగా తీర్చిదిద్దారు. ఇక ఇప్పుడు వాలెంటైన్స్ డే రోజున లవ్ స్టోరీ సినిమా మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. చైతన్య, సాయి పల్లవి అభిమానులు సినీ ప్రేమికులు ఈ ఆల్-టైమ్ క్లాసిక్ ని మరోసారి బిగ్ స్క్రీన్ పై ఎంజాయ్ చేయడానికి రెడీ అవుతున్నారు.

పక్కా ఫ్యామిలీ డ్రామాగా అలరించనున్న

# 'ఓం శాంతి శాంతి శాంతిః'




డైరెక్టర్ నుంచి యాక్టర్‌గా మారి బిజీ అయిన తరుణ్ భాస్కర్ తాజాగా మరో సినిమాతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అయ్యాడు. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఇప్పటికే ప్రేక్షకుల్లో ఓ మంచి బజ్ క్రియేట్ చేసింది. మోగుడు-పెళ్లాం మధ్య ఈగో క్లాష్ అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఏ.ఆర్.సజీవ్ డైరెక్ట్ చేశారు. ఇక తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు చిత్ర యూనిట్. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునేలా ఉండటం విశేషం. గోదావరి జిల్లా నేపథ్యంలో సాగే ఈ కథలో హీరోకు నచ్చని పెళ్లి జరుగుతుంది. ఆ తర్వాత తన భార్యతో హీరో ఎలా ప్రవర్తించాడు.. అతడి భార్య దానికి ఎలా స్పందించి.. వారి మధ్య ఎలాంటి సంఘటనలు జరుగుతాయి.. ఈ క్రమంలో జరిగే ఫ్యామిలీ డ్రామా ఎలా ఉండబోతుంది.. అనే కథను ఈ సినిమాలో చూపించబోతున్నట్లు మనకు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. తరుణ్ భాస్కర్ తనదైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతున్నాడు. అయితే, ఈ ట్రైలర్‌లో ఈషా రెబ్బా నుంచి ఎలాంటి డైలాగులు రాకపోవడంతో ఆమె పాత్ర పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ ఏర్పడింది. ఇక ఈ సినిమాలో గోదారోళ్ళ ఎటకారం మనకు మరింత చూపించబోతున్నారు చిత్ర యూనిట్. జే క్రిష్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టి, వివేక్ కృష్ణని, అనూప్ చంద్రశేఖరన్, సాదిక్ షేక్, నవీన్ శనివారపు ప్రొడ్యూస్ చేశారు. ఇక ఈ చిత్రాన్ని జనవరి 30న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL